విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు..

PEN SATTA Telugu Daily





సంపుటి : 3 | సంచిక : 238 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | ఆదివారం 18 జనవరి 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool


## ట్రంప్ మార్గం మనకూ తప్పదు తేల్చేసిన మోదీ



పశ్చిమబెంగాల్ : అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న పశ్చిమబెంగాల్లో ప్రధాని మోదీ శనివారం సుడిగాలి ప్రచారం చేశారు. రాష్ట్రం లోని మాల్దాలో వందే భారత్ స్లీపర్ రైలుతో పాటు నాలుగు అమృత్ భారత్ రైళ్లను కూడా ప్రారంభించిన ప్రధాని, అనంతరం నిర్వహించిన బహిరంగసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో చొరబాటుదారుల ఏరివేతకు చేపడుతున్న చర్యల్ని ప్రధాని సమర్థించుకున్నారు. రాష్ట్రంలో భారీ ఎత్తున చొరబాట్లను ప్రోత్సహిస్తున్నారని మమతా బెనర్జీ సర్కార్ పై

వివరాలు 2లో..

## ఇరాన్‌లో తీవ్ర ఉద్రిక్తత పుతిన్, నెతన్యాహు చర్చ



రష్యా : ఇరాన్‌లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఫోన్‌లో చర్చించారు.

వివరాలు 2లో..



# అమ్మోనియా-గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్ట్ కు చంద్రబాబు, పవన్ శంకుస్థాపన

- కాకినాడలో రూ.18 వేల కోట్ల ఏఎమ్ గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టుకు శంకుస్థాపన
- రాష్ట్రానికి ఈ ప్రాజెక్టు గేమ్ ఛేంజర్ అవుతుందన్న సీఎం చంద్రబాబు
- ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ అమ్మోనియా పరిశ్రమగా రూపకల్పన
- 2027 జూన్ నాటికి ప్రాజెక్టు తొలి దశ ఉత్పత్తి ప్రారంభం
- రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ప్రకటన






కాకినాడ, జనవరి 17: కాకినాడ-ఏఎం గ్రీన్ సంస్థ నిర్మిస్తున్న గ్రీన్ అమ్మోనియా-గ్రీన్ హైడ్రోజన్ కాంప్లెక్స్ కు సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు శంకుస్థాపన చేశారు. శనివారం ఉదయం కాకినాడ చేరుకున్న వీరిద్దరూ నగరంలో ఏర్పాటు చేయనున్న ఈ భారీ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని ప్రారంభించారు. ఏడాదికి 1.5 మిలియన్ టన్నుల గ్రీన్ అమోనియా ఉత్పత్తి సామర్థ్యంతో నిర్మించనున్న ప్లాంట్ నమూనాను పరిశీలించారు. అనంతరం ఏఎం గ్రీన్ సంస్థ యంత్ర పరికరాల బిగింపు పైలాన్ ను

వివరాలు 2లో..

## దావోస్‌కు సీఎం చంద్రబాబు... 4 రోజులు 36 కార్యక్రమాలు




- ప్రపంచ ఆర్థిక సదస్సులో పారిశ్రామిక దిగ్గజాలతో చర్చలు
- ఐబీఎం, గూగుల్, మేర్స్క్ సీఈఓలతో కీలక సమావేశాలు
- 4 రోజుల పర్యటనలో 36 కార్యక్రమాల్లో పాల్గొననున్న సీఎం
- తొలిరోజు 20 దేశాల ఎన్నార్టీలతో డయాస్పోరా సమావేశం

**అమరావతి, జనవరి 17:** వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యుఈఎఫ్) దావోస్ సదస్సులో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు, ఉన్నతాధికారులతో కూడిన బృందం ఆదివారం విదేశీ పర్యటనకు బయల్దేరనుంది. నాలుగు రోజుల పాటు దావోస్‌లో జరగనున్న ఈ కీలక పర్యటనలో, ఆంధ్రప్రదేశ్ కు పెట్టుబడులు ఆకర్షించడం లక్ష్యంగా సీఎం విస్తృత స్థాయిలో సమావేశాలు, చర్చల్లో పాల్గొననున్నారు. ఆదివారం రాత్రి 8.35 గంటలకు విజయవాడ విమానాశ్రయం నుంచి దిల్లీ కి వెళ్లనున్న సీఎం బృందం, అక్కడి నుంచి స్విట్జర్లాండ్ లోని జ్యూరిచ్‌కు ప్రయాణం చేయనుంది.

వివరాలు 2లో..

# ట్రంప్ ఓ క్రిమినల్

## ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ

## ఇరాన్ లో అల్లర్లకు ఆయనే కారణం..



ఇరాన్: ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ ను ఇరాన్ ఓ క్రిమినల్ గా భావిస్తోందని అన్నారు. ఇరాన్ లో దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసనలను ట్రంప్ ప్రేరేపిస్తున్నారని, ఇరాన్ లో నిరసనలు,

వివరాలు 2లో..




## వైసీపీ నేతలు మాటు వేసి టీడీపీ నేతల పై కత్తులతో దాడి

కాకినాడ, జనవరి 17: జిల్లా లోని తుని ప్రాంతంలో వైసీపీ నేతలు బరితెగించారు. కోటనందూరు మండలం అల్లిపూడి గ్రామంలో కనుమ పండుగ రోజు ఘోరం జరిగింది. పుట్టినరోజు వేడుకలకు వెళ్లి తిరిగి వస్తున్న టీడీపీ నేతల పై కొందరు వైసీపీ కార్యకర్తలు విచక్షణా రహితంగా దాడి చేశారు. మాటువేసి మరీ కత్తులు, ఇనుప రాడ్లతో ముగ్గురు వ్యక్తుల పై దాడి చేశారు. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వైసీపీ నేతల దాడిలో లాలం బంగారయ్య(30) అనే టీడీపీ నేత తీవ్ర మైన కత్తిపోట్లతో నేలకొరిగాడు. వెంటనే ఆయన్ను తుని ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కొద్ది నిమిషాల్లోనే

వివరాలు 2లో..


# వైసీపీకి అమరావతి పాపమే శాపమైంది




- ప్రజా రాజధాని అమరావతిపై వైసీపీ విషం చిమ్ముతోందని మంత్రి పార్థసారథి విమర్శ
- నాడు అసెంబ్లీలో జై కొట్టి, అధికారంలోకి వచ్చాక జగన్ మాట మార్చారని ఆరోపణ
- సొంత ప్యాలెస్‌లకు వేల కోట్లు ఖర్చుపెట్టారని, రాజధానికి మాత్రం అడ్డుపడుతున్నారని ఫైర్
- అమరావతి పనులు వేగవంతం చేశాం, రాష్ట్ర సమగ్ర అభివృద్ధే కూటమి లక్ష్యమని స్పష్టీకరణ

వివరాలు 2లో..

## మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి కి ఈడి నోటీసులు





హైద్రాబాద్, జనవరి 17: మాజీ ఎంపీ విజయసాయి రెడ్డికి ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) హైదరాబాద్ విభాగం నోటీసులు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో జనవరి 22 న విచారణకు

వివరాలు 2లో..

## అమరావతిలో పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహం..



అమరావతి, జనవరి 17: రాజధాని అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు కానుంది. మార్చి 16 న పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ కార్యక్రమం జరగనుంది. శాఖమూరు ప్రాంతంలో ఆరున్నర ఎకరాల విస్తీర్ణంలో పొట్టి శ్రీరాములు స్మృతి వనం నిర్మిస్తున్నారు. ఈ స్మృతి వనం లోనే 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. 58 రోజుల నిరాహార దీక్షకు గుర్తుగా 58 అడుగులు పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ఏపీ ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రచిస్తోంది. అమరావతిలో పలు ఐకానిక్ కట్టడాలు ఉండేలా చర్యలు చేపడుతోంది.

వివరాలు 2లో..

# మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి కి ఈడి నోటీసులు

మొదటి పేజీ తరువాయి

హాజరు కావాలని ఆదేశించింది. 2019-2024 మధ్య మద్యం విధానంలో భారీగా లంచాలు, నిధుల మళ్లింపు ఆరోపణల పై ఈ దర్యాప్తు జరుగుతోంది. ఈ వ్యవహారంలో ఇప్పటికే పలువురిని విచారించగా, తాజాగా విజయ సాయి రెడ్డి కి నోటీసులు రావడం కలకలం రేపుతోంది. 2019 నుండి 2024 మధ్య ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేసిన మద్యం విధానం పై దర్యాప్తులో భాగంగా విజయ సాయి రెడ్డి ని ప్రశ్నించనున్నట్లు ఈడీ వర్గాలు తెలిపాయి. మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద ఈ దర్యాప్తు జరుగుతోంది. ఏపీ లిక్కర్ స్కామ్‌లో భారీగా లంచాలు తీసుకోవడం, నిధులు మళ్లించడం వంటి ఆరోపణలు ప్రధానంగా వినిపిస్తున్నాయి. మద్యం కేసులో ఇప్పటికే పలువురు ప్రముఖులను విచారించగా తాజాగా విజయ సాయి రెడ్డి కి నోటీసులు జారీ కావడం సంచలనంగా మారింది. ఈ కేసును ఆంధ్రప్రదేశ్ పోలీసుల ప్రత్యేక దర్యాప్తు బృందం (ఎస్ఐటి) కూడా విచారిస్తోంది. సిట్ ప్రకారం, గత వైసీపీ ప్రభుత్వం కొత్త మద్యం విధానం ద్వారా సరఫరాదారుల నుండి 15 నుంచి 20 శాతం వరకు లంచాలు వసూలు చేసిందని ఆరోపణలున్నాయి. లంచాలు ఇవ్వడానికి నిరాకరించిన ప్రముఖ మద్యం బ్రాండ్ లను పక్కన పెట్టారని కూడా ఎస్ఐటి తెలిపింది. తదర్యాప్తు అధికారులు చెప్పిన దాని ప్రకారం, ఆటోమేటిక్ కొనుగోలు వ్యవస్థను తీసివేసి, మాన్యువల్ అనుమతులకు మార్చారు. దీనివల్ల సరఫరా ఆర్డర్లలో అవకతవకలు జరిగాయని ఆరోపణలున్నాయి. నకిలీ డిస్టిలరీలను ఏర్పాటు చేసి, ఎక్కువ మొత్తంలో సరఫరా ఆర్డర్లు పొంది, నకిలీ లావాదేవీల ద్వారా నిధులను మళ్లించారని కూడా ఆరోపణలున్నాయి. ఈడీ ఆరోపణల ప్రకారం, అర్హత ప్రమాణాలను మార్చి, సరఫరాదారులను లంచాలు ఇవ్వాలని బలవంతం చేశారు. నకిలీ విక్రేతల చెల్లింపులు, అధిక ధరల బిల్లులు, నకిలీ కంపెనీల ద్వారా లంచాలు సేకరించి,

ఎన్నికల కోసం, వ్యక్తిగత లాభాల కోసం విదేశాలకు తరలించారని ఈడీ ఆరోపించింది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ మద్యం సరఫరాదారులకు చెల్లించిన మొత్తంలో కొంత భాగాన్ని, వస్తువులు, సేవల కోసం చెల్లింపుల మాటున వివిధ కంపెనీలకు మళ్లించారని ఈడీ ఆరోపిస్తోంది. ఇలాంటి అనేక నకిలీవి, అధిక ధరలతో లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. కొన్ని సందర్భాల్లో, నగదు, బంగారం కొనుగోలు చేయడానికి ఈ నిధులను నగల వ్యాపారులకు మళ్లించి, ఆ తర్వాత వాటిని నిందితులకు అప్పగించారని కూడా దర్యాప్తు అధికారులు ఆరోపించారు.

# అమరావతిలో పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహం..

మొదటి పేజీ తరువాయి

అలాగే అమరావతిలో ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం, ఎయిర్ పోర్ట్, స్పోర్ట్స్ సిటీ ఇలా ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను చేపడుతోంది. వీటితో పాటుగా అమరావతిలో పొట్టి శ్రీరాములు, ఎన్టీఆర్ వంటి ప్రముఖుల విగ్రహాలను సైతం ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమం లోనే అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ ముహూర్తం ఖరారైంది. మార్చి 16 వ తేదీన అమరావతిలో పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ విషయాన్ని ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాజేష్ వెల్లడించారు. రాష్ట్రం కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన 58 రోజుల దీక్షకు గుర్తుగా రాజధానిలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు డూండి రాజేష్ తెలిపారు. మార్చి 16 న ఈ విగ్రహావిష్కరణ చేయనున్నట్లు తెలిపారు. మరోవైపు పశ్చిమ గోదావరి జిల్లా లోని పెనుగొండ పేరును వాసవీ పెనుగొండగా మార్చుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మీద సంతోషం వ్యక్తం చేశారు. మరో వైపు అమరావతిలో ఏర్పాటు చేసే పొట్టి శ్రీరాములు విగ్రహానికి 'స్టాట్యూ ఆఫ్ శాక్రి ఫైస్ అనే పేరు పెట్టారు. అమరావతి రాజధాని ప్రాంతం లోని శాఖమూరులో 6.8 ఎకరాల విస్తీర్ణంలో పొట్టి శ్రీరాములు విగ్రహం, స్మృతి వనం ఏర్పాటు చేస్తున్నారు. మార్చి 16 న పొట్టి శ్రీరాములు 125 వ జయంతి కావటంతో.. అదే రోజున ఈ స్మృతివనంలో ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహాన్ని ప్రారంభించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. విగ్రహావిష్కరణ అనంతరం పొట్టి శ్రీరాములు 125 జయంతి ఉత్సవాలను మార్చి 16 నుంచి ఏడాది పొడవునా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనుంది. మరో వైపు పొట్టి శ్రీరాములు విగ్రహం ప్రాజెక్టును పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ సమన్వయంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్మిస్తోంది. పొట్టి శ్రీరాములు విగ్రహంతో పాటుగా అమరావతిలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అయితే ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు పై వివిధ పార్టీల నుంచి రాజకీయ విమర్శలు వస్తున్నాయి.

# వైసీపీకి అమరావతి పాపమే శాపమైంది

అమరావతి, జనవరి 17: రాజధాని అమరావతి కి సీఎం చంద్రబాబు పిలుపునకు 29 వేల మంది రైతులు ముందుకు వచ్చి 33 వేల ఎకరాల భూమిని రాజధాని కోసం స్వచ్ఛందంగా ఇచ్చారని, ఇది ప్రపంచం లోనే అరుదైన సంఘటన అని మంత్రి పార్థ సారధి అన్నారు. రాజధాని అభివృద్ధి పై మంత్రి కొలుసు పార్థసారథి కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 2014 లో అసెంబ్లీలో అమరావతికి మద్దతిచ్చిన జగన్ రెడ్డి, 2019 ఎన్నికల ముందు అక్కడే ఇల్లు కట్టుకున్నానని ప్రజలను నమ్మించి, అధికారం లోకి వచ్చాక దానిని నాశనం చేయడం ఘోర మైన నమ్మక ద్రోహమని ఆరోపించారు. మూడు రాజధానుల పేరుతో జగన్ రెడ్డి ఐదేళ్లు కాలయాపన చేసి, ఒక్క రాజధాని నైనా నిర్మించకుండా, రాష్ట్రాన్ని అయోమయం లోకి నెట్టారని, ఇది తుగ్లక్ పాలనకు సమానమని మంత్రి విమర్శించారు.

అమరావతిని ఎడారిగా, శ్మశానంతో పోల్చి, కమ్మరావతి - బ్రహ్మరావతి వంటి నీచమైన మాటలతో ప్రాంతీయ, కుల విద్వేషాలు రెచ్చగొట్టడంతో వైసీపీ రాజకీయాల స్థాయిని బయట పెట్టిందని పేర్కొన్నారు. న్యాయం కోసం శాంతియుతంగా ఉద్యమించిన రైతులు, మహిళల పై అరాచకంగా పోలీసులతో దౌర్జన్యం చేయించి, ఉద్యమాన్ని అణచివేయాలని జగన్ ప్రభుత్వం ప్రయత్నించిందని మంత్రి ఆరోపణలు చేశారు. 2024 ఎన్నికల్లో ప్రజల కోపానికి గురైన వైసీపీ కి అమరావతి పాపమే శాప మైందని, కేవలం 11 సీట్లకే పరిమిత మైందన్నారు. మాట్లాడితే నదీ ఒడ్డున రాజధాని ఎందుకు అని ప్రశ్నించే జగన్ కు లండన్, వాషింగ్టన్, కైరో వంటి ప్రపంచ నగరాలన్నీ నదీ తీరాల్లోనే అభివృద్ధి చెందిన విషయం తెలియకపోవడం ఆశ్చర్యకరమని పార్థ సారథి వ్యాఖ్యానించారు. ఒకప్పుడు సైబరాబాద్‌ను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దిన చంద్రబాబు ఇప్పుడు అమరావతిని క్వాంటం వ్యాలీగా మార్చి రాష్ట్ర భవిష్యత్తుకు దారి చూపిస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే వరల్డ్ బ్యాంక్, ఏడీబీ, నాబార్డ్ నుంచి వేల కోట్ల నిధులు సమీకరించి అమరావతిలో పనులను వేగంగా ప్రారంభించిందని తెలిపారు. అమరావతిలో భూముల విలువ పెరగడం ద్వారా వచ్చే ఆదాయంతో రాయలసీమ, ఉత్తరాంధ్ర సహా రాష్ట్రం లోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్న స్పష్ట మైన ఆర్థిక దృష్టితో ప్రభుత్వం ముందుకెళ్తోందని వివరించారు. 30 శాతం గ్రీన్ కవర్, 10 శాతం వాటర్ బాడీస్ తో పర్యావరణానికి హానిలేకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో రాజధాని నిర్మాణం జరుగుతోందని మంత్రి చెప్పారు.

పీపీపీ(పబ్లిక్, ప్రైవేట్, పార్ట్నర్షిప్) విధానంలో పెట్టుబడులు పెడితే అరెస్ట్ చేస్తామని బెదిరించడం ద్వారా జగన్ పెట్టుబడిదారులను భయపెడుతున్నారు అని, గతంలో సోలార్ ఒప్పందాల రద్దుతో రాష్ట్రానికి వేల కోట్ల నష్టం తెచ్చారని పార్థ సారథి ఆరోపించారు. జగన్ కు నిజంగా ప్రజల పై ప్రేమే ఉంటే, రాజధాని పై ఉన్న సందేహాలను అసెంబ్లీకి వచ్చి చర్చించాలి తప్ప, బయట ఉండి విష ప్రచారం చేయడం సరైన రాజకీయ ధోరణి కాదన్నారు. 2027-28 నాటికి అంతర్జాతీయ స్థాయి అమరావతిని, అలాగే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో ముందుకు నడిపించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా మంత్రి పార్థ సారధి పేర్కొన్నారు.

# ట్రంప్ ఓ క్రిమినల్

మొదటి పేజీ తరువాయి

అల్లర్లకు ట్రంప్ కారణం అని ఖమేనీ అన్నారు. ఈ మేరకు ఓ టెలివిజన్ ప్రసంగంలో ఖమేనీ ఈ వ్యాఖ్యలు చేశారు. మరో వైపు ఇరాన్ లోని నిరసనకారులకు సామూహిక ఉరిశిక్ష అమలు చేయనందుకు ఇరాన్ లోని నాయకులకు ట్రంప్ కృతజ్ఞతలు చెప్పడం విశేషం. ఇటీవల జరిగిన ఆందోళనలను వాషింగ్టన్ ప్రోత్సహించిందని ఖమేనీ ఆరోపించారు. ఇరాన్ లో చెలరేగిన అల్లర్లు, నిరసనల కారణంగా మరణాలు, నష్టం, అపకీర్తి కలిగాయని అందుకు కారణ మైన ట్రంప్ ను క్రిమినల్ గా పరిగణిస్తున్నామని ప్రకటించారు. మరో వైపు ఇరాన్ లో జరుగుతున్న పరిణామాల పై ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనల్లో అరెస్ట్ అయిన 800 మందికి విధించాల్సిన ఉరిశిక్షలను ఇరాన్ ప్రభుత్వం రద్దు చేయడం పై ట్రంప్ హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని తాము ఎంతో గౌరవిస్తున్నట్లు తెలిపారు. ఓ వైపు పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న క్రమంలో అమెరికా అధ్యక్షుడు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉంటే ఇరాన్ లో ఆందోళనకారులకు మద్దతుగా దాడులు చేయడానికి ఇదివరకు అమెరికా సిద్ధమైంది. అయితే ప్రస్తుతం ఈ విషయంలో వెనక్కు తగ్గినట్లు తెలుస్తోంది. ఇరాన్ పై దాడి చేయడం లేదని స్వయంగా ట్రంప్ తాజాగా పేర్కొనడం ఆసక్తిని రేపుతోంది. సైనిక చర్య పై ఇప్పటి కైతే చూసి నిర్ణయం తీసుకుంటామని ట్రంప్ పేర్కొనడం విశేషం. ఇక ఇరాన్ లో గతేడాది డిసెంబర్ లో మొదలైన అల్లర్లు, నిరసనలు క్రమంగా దేశవ్యాప్తంగా వ్యాపించాయి. ఇరాన్ కరెన్సీ విలువ కోల్పోవడం, నీటి సమస్య, నిరుద్యోగం, పెరుగుతున్న ధరలు తదితర అంశాల్లో ప్రభుత్వ వ్యతిరేకత పెరిగి నిరసనలు పెరిగాయి. అయితే ఈ అల్లర్లు, నిరసనలను ఇరాన్ ప్రభుత్వం అణచివేసే ప్రయత్నం చేసింది. ఇప్పటికే వేలాదిమంది మృతి చెందినట్లు మానవ హక్కుల సంస్థలు పేర్కొన్నాయి.

# అమ్మోనియా-గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్ట్ కు చంద్రబాబు, పవన్ శంకుస్థాపన

మొదటి పేజీ తరువాయి

కూడా ఆవిష్కరించారు. ఎంత ఎత్తుకు ఎదిగినా స్వగ్రామాన్ని, మూలలను మరిచిపోకూడదని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఇంధన రంగంలో ఇదో చారిత్రక మైలురాయిగా నిలవనుందని చెప్పారు. రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా తయారు చేస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రపంచం మొత్తం కాకినాడ వైపు చూస్తుందని తెలిపారు. మన సంస్కృతిని కాపాడుకుంటూ టెక్నాలజీని వాడుకోవాలని సూచించారు. మనం ఎంత ఎత్తుకు ఎదిగినా మూలాలను మరచిపోవద్దని చెప్పారు. ఆనాడు నాగార్జున ఫెర్టిలైజర్స్ ఏర్పాటులో దివంగత ఎన్టీఆర్ ఎంతో చొరవ చూపారని, గ్రీన్ అమ్మోనియా భవిష్యత్ లో పెను మార్పునకు నాంది పలుకుతుందని తెలిపారు. ప్రపంచం లోనే అతిపెద్ద గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ ఇది అన్నారు. 2027 జూన్ నాటికి తొలిదశ ఉత్పత్తి ప్రారంభమవుతుందని తెలిపారు. చరిత్రను తిరగరాయడంలో తెలుగువాడు ముందున్నందుకు గర్వంగా ఉందన్నారు. బొగ్గు వినియోగం వల్ల పర్యావరణం దెబ్బతింటోంది, కాలుష్యం వల్ల సముద్రం లోనూ పెనుమార్పులు వస్తున్నాయని తెలిపారు. కాబట్టి గ్రీన్ అమ్మోనియాతో భవిష్యత్తులో పెనుమార్పుకు నాంది పలుకుతున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. ఇక్కడి నుండి ఉత్పత్తి అయ్యే గ్రీన్ అమ్మోనియాను జర్మనీ, జపాన్, సింగపూర్ వంటి దేశాలకు ఎగుమతి చేయనున్నారని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. తద్వారా భారత్ ఒక గొప్ప ఇంధన ఎగుమతిదారుగా ఎదుగుతుందన్నారు. బొగ్గు వినియోగంతో పర్యావరణం దెబ్బతినడమే కాకుండా పర్యావరణానికి ముప్పువాటిల్లే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. ఎరువులు, పురుగు మందుల వినియోగం బాగా తగ్గించాలని, గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి పెంచాలని ప్రధాని మోదీ కోరుతున్నట్లు గుర్తు చేశారు. 2014 లో తమ ప్రభుత్వం గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియాకు నాంది పలికిందని. సన్ రైజ్ ఆంధ్రప్రదేశ్ లో 20 పోర్టులు వస్తున్నాయని చెప్పారు. మరో వైపు బలమైన సంకల్పం ఉంటేనే ఏదైనా సాధించగలమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. చలమలశెట్టి అనిల్, మహేష్ కు హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. అనేక కష్టనష్టాలను తట్టుకుని 'ఏఎం గ్రీన్' కంపెనీ పెట్టారన్నారు. 'ఏఎం గ్రీన్' కంపెనీ 495 ఎకరాల్లో ఏర్పాటు కానుందని, పర్యావరణాన్ని పరి రక్షించుకుంటూ ముందు కెళ్తున్నామని చెప్పారు. గ్రీన్ హైడ్రోజన్ దిశగా మనం వేసే అడుగులు చాలా కీలకమని, క్లీన్ ఎనర్జీ పాలసీ ద్వారా పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని తెలిపారు. కాలుష్యరహిత ఇంధన ప్రయాణంలో ఇదో మైలురాయి అన్నారు.


# వైసీపీ నేతలు మాటు వేసి టీడీపీ నేతల పై కత్తులతో దాడి

మొదటి పేజీ తరువాయి

మృతి చెందాడు. గాయపడిన ఇద్దరు టీడీపీ నేతలు ప్రస్తుతం, కాకినాడ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిలో శ్రీరామ్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. శుక్రవారం రాత్రి ఓ టీడీపీ నేత పుట్టినరోజు వేడుకల నుంచి తిరిగి వస్తుండగా సుమారు 20 మంది మంది కలిసి కత్తులు, ఇనుప రాడ్లతో వారి పై దాడి చేశారు. ఇరు వర్గాల మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. ఘటన తర్వాత గ్రామానికి చెందిన పలువురు వైసీపీ కార్యకర్తలు పరారైనట్లు సమాచారం. ఈ ఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. టీడీపీ నేతలపై దాడితో ఆ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొంది. దీంతో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. టీడీపీ నేతలపై దాడి ఘటన జిల్లాలో తీవ్ర కలకలం రేపుతోంది. నచ్చజెప్పేందుకు వెళ్లిన పాపానికి.. మరో వైపు తొండంగి మండలం ఏ.కొత్తపల్లి తూర్పు వీధిలో వైసీపీ శ్రేణులు రెచ్చిపోయారు. గుండాట డబ్బుల పంపకాల్లో వైసీపీలో రెండు వర్గాల మధ్య వివాదం చెలరేగింది. ఘర్షణ తీవ్రస్థాయి చేరడంతో వారికి నచ్చజెప్పేందుకు వెళ్లిన టీడీపీ నేతల పైనే తిరిగి దాడి చేశారు వైసీపీ కార్యకర్తలు. వీరిని ఒక వర్గంగా భావించి బీరు బాటిళ్లు, కర్రలు, రాళ్లతో దాడి చేశారు. ఈ ఘటనలో టీడీపీకి చెందిన కొంజర్ల గోవిందు, నామాల గోపికి గాయాలయ్యాయి. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# హజరత్ అలి పీర్ల పంజా, మదర్సాను సందర్శించిన మంత్రి లోకేష్





విజయవాడ, జనవరి 17 : పాత మంగళగిరి 26 వ వార్డులో పునర్ నిర్మించిన హజరత్ అలి పీర్ల పంజా, మదర్సాను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు. హజరత్ అలి పీర్ల పంజా, మదర్సా అభివృద్ధికి మంత్రి లోకేష్ రూ.2.5 లక్షల ఆర్థిక సాయం అందించారు. ముందుగా పీర్ల పంజా ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు ముస్లీం మత పెద్దలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అందరితో కలిసి ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీ ఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస రావు, గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, హజరత్ అలి కమిటీ అధ్యక్షులు షేక్ సుభాని, షేక్ రఫి, షేక్ జాని, షేక్ సాదిక్, షేక్ మహ్మద్ అలీ, షేక్ ఆషిక్, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రంప్ మార్గం మనకూ తప్పదు తేల్చేసిన మోదీ

మొదటి పేజీ తరువాయి

ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న భారీ చొరబాట్లు రాష్ట్ర జనాభా లెక్కల్ని మార్చాయని, అలాగే అనేక జిల్లాల్లో హింసకు దారితీశాయని ఆరోపించారు. రాజకీయ ప్రోత్సాహంతో ఇది పెరుగుతోందన్నారు. పశ్చిమ బెంగాల్ ముందు చొరబాట్లు అతిపెద్ద సవాళ్లలో ఒకటిగా నిలిచిందన్నారు. అనేక అభివృద్ధి చెందిన దేశాలు చేస్తున్నట్లుగానే వీటి పై కఠిన చర్యలు అవసరమని తెలిపారు. బెంగాల్ ముందు చొరబాట్లు చాలా పెద్ద సవాలు అని ప్రధాని తెలిపారు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన, సంపన్న దేశాలు డబ్బు కొరత లేకుండా ఉన్నాయి, అయినప్పటికీ అవి వలసల్ని తొలగిస్తున్నాయని మోదీ గుర్తు చేశారు. పశ్చిమ బెంగాల్ నుండి చొరబాట్లను తొలగించడం కూడా అంతే అవసరం అన్నారు. తాజాగా జరిగిన హింసాత్మక సంఘటనలను వలసల సమస్యతో ముడిపెడుతూ, చొరబాట్ల కారణంగా మాల్దా, ముర్షిదాబాద్‌తో సహా రాష్ట్రం లోని కొన్ని ప్రాంతాల్లో అల్లర్లు చెలరేగాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రాష్ట్రంలో చొరబాటుదారులను స్థిరపరచడానికి పాలక టిఎంసి సిండికేట్ వ్యవస్థ చురుకుగా పనిచేస్తోందని విమర్శించారు. దీని వలన అనేక ప్రాంతాలలో జనాభా మార్పులు వస్తున్నాయని ఆయన ఆరోపించారు.

# ఇరాన్‌లో తీవ్ర ఉద్రిక్తత పుతిన్, నెతన్యాహు చర్చ

మొదటి పేజీ తరువాయి

నెతన్యా హూతో మాట్లాడిన పుతిన్ ఇరాన్ తో కొనసాగుతున్న ఉద్రిక్తతలు, పశ్చిమాసియాలో పరిస్థితుల పై చర్చించారని రష్యా అధ్యక్ష భవనం క్రెమ్లిన్ తెలిపింది. ప్రాంతీయ స్థిరత్వం, భద్రత కోసం రాజకీయ, దౌత్యపర మైన ప్రయత్నాలకు సానుకూలంగా ఉన్నామని చెప్పారు. అన్ని స్థాయిల్లో సంబంధాలను కొనసాగించేందుకు ఇద్దరు నేతలు అంగీకరించారని క్రెమ్లిన్ వెల్లడించింది. అదే విధంగా, ఆర్థిక సమస్యల కారణంగా కొనసాగుతున్న నిరసనలను చల్లార్చి, దేశంలో శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి చేస్తున్న ప్రయత్నాలను ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ ఫోన్ లో పుతిన్ కు వివరించారని కూడా క్రెమ్లిన్ తెలిపింది. ఇదిలా ఉండగా ఇరాన్ లో ధరల పెరుగుదల, అధిక ద్రవ్యోల్బణంతో మొదలైన నిరసనలు క్రమంగా ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమాలుగా మారాయి. ఈ నిరసనల పై ప్రభుత్వ అణచివేత చర్యల వల్ల వేలాది మంది అరెస్టయ్యారు. వందలాది మరణాలు చోటుచేసుకున్నాయని సమాచారం.

# దావోస్‌కు సీఎం చంద్రబాబు... 4 రోజులు 36 కార్యక్రమాలు

మొదటి పేజీ తరువాయి

అక్కడ హిల్టన్ హోటల్ లో స్విట్జర్లాండ్‌లో భారత రాయబారి మృదుల్ కుమార్ ముఖ్యమంత్రి తో మర్యాద పూర్వక భేటీ కానున్నారు. అనంతరం ఎరోస్ ఇన్నోవేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ కిషోర్ లుల్లా, సహ అధ్యక్షులు రిథిమా లుల్లా, స్వనీత్ సింగ్ లతో సీఎం సమావేశం జరగనుంది. జ్యూరిచ్‌లో భారత ఎంబసీ ఆధ్వర్యంలో నిర్వహించే తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. 20 దేశాల నుంచి వచ్చిన ఎన్ఆర్ఐ లతో జరిగే ఈ సమావేశంలో తెలుగు ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించనున్నారు. అనంతరం రోడ్డు మార్గాన జ్యూరిచ్ నుంచి దావోస్ కు సీఎం ప్రయాణం చేస్తారు. దావోస్ పర్యటన తొలి రోజున యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రితో జరిగే బహుళ దేశాల సమావేశంలో సీఎం పాల్గొంటారు. టాటా సన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తో కలిసి ముఖ్యమంత్రితో భేటీ కానున్నారు. సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ తోనూ సమావేశం జరగనుంది. ఆ రోజే అంతర్జాతీయ మీడియా సంస్థ పోలిటికో కు సీఎం ప్రత్యేక ఇంటర్వ్యూ ఇవ్వనున్నారు. రెండో రోజు పర్యటనలో ఇండియా ఎట్ సెంటర్ - జియోగ్రఫీ గ్రోత్, ఏపీ అడ్వాంటేజ్ అంశం పై సీఐఐ నిర్వహిస్తున్న బ్రేక్‌ఫాస్ట్ సమావేశంలో సీఎం పాల్గొంటారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇండియా లాంజ్ ప్రారంభోత్సవానికి హాజరవుతారు. ఐబీఎం ఛైర్మన్, సీఈఓ అరవింద్ కృష్ణ, గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ లతో సీఎం కీలక సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ భేటీలకు ఐటీ మంత్రి నారా లోకేష్ కూడా హాజరవుతారు. అదే రోజు వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్ ప్రెన్యూర్ ప్యానల్ డిస్కషన్ లో పాల్గొన్న అనంతరం సీఎన్‌బీసీ ఇంటర్నేషనల్ కు సీఎం ప్రత్యేక ఇంటర్వ్యూ ఇవ్వనున్నారు. వరల్డ్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఆర్గనైజేషన్ డైరెక్టర్ జనరల్ డారెన్ టాంగ్, ఎన్విడియా ఉపాధ్యక్షుడు కాలిస్టా రెడ్మండ్, మోలర్ మేర్స్క్ సీఈఓ విన్సెంట్ క్లెర్క్ వంటి ప్రముఖుల తోనూ సీఎం ముఖాముఖి భేటీలు జరగనున్నాయి. మూడో రోజు పర్యటనలో పారిశ్రామిక అభివృద్ధి, ఇన్నోవేషన్, ఎనర్జీ ట్రాన్సిషన్, వాతావరణ మార్పులు, ఏఐ ఆధారిత గ్లోబల్ ఎకానమీ వంటి అంశాల పై జరిగే పలు సెషన్లలో సీఎం పాల్గొంటారు. బ్లూమ్‌బర్గ్ నిర్వహించే ఏఐ మూమెంట్ - ట్రాన్స్‌ఫార్మింగ్ గ్లోబల్ ఎకానమీ సెషన్‌లో ముఖ్య వక్తగా ప్రసంగించనున్నారు. ఏపీ లాంజ్‌లో నిర్వహించే మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమంలో కేంద్ర మంత్రులతో కలిసి పాల్గొంటారు.

# విషంకక్కడం మానుకో జగన్ కు మంత్రి సవిత హితవు





- సీఎం చంద్రబాబు హయాంలో అభివృద్ధి పరుగులు.
- ఓర్వలేకపోతున్న వైసీపీ బ్యాచ్.
- సొంత కార్యకర్తలనే వేధించిన చరిత్ర నీది.
- ఉషశ్రీ చరణ్ పై మంత్రి సవిత మండిపాటు.
- కళ్యాణదుర్గం అభివృద్ధిపై చర్చకు వస్తా డేట్ చెప్పు మంత్రి సవిత.

**శ్రీసత్యసాయి,పెన్ సత్తా, జనవరి 17:** అప్పులు, పశు, జింక మాంసాల పేరుతో సొంత కార్యకర్తలనే కేసుల పెట్టి, వేధించిన చరిత్ర మీదని, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం పై విషం కక్కడం మానుకోవాలని, కూటమి ప్రభుత్వానికి సహకరించాలని జగన్ కు, ఆయన పార్టీ నాయకులకు హితవు మంత్రి సవిత పలికారు. పరిగి మండలం పాత్రగానీపల్లి గ్రామం నుంచి బీచిగానిపల్లి గ్రామం వరకు రూ.80 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి ఆమె శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బీచిగానిపల్లిలో నిర్వహించిన సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం హయాంలో రాష్ట్రం లోనూ, నియోజక వర్గం లోనూ అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే బీచిగానిపల్లిలో ఉపాధి హామీ పథకం కింద రూ.4 కోట్లతో 56 పనులు చేశామన్నారు. రూ.76 లక్షలతో సీసీ రోడ్లు, కాలువలు నిర్మించామన్నారు. తాగునీటి కల్పనకు మూడు ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించామన్నారు. రూ.2 కోట్లు వెచ్చించి బీసీ హాస్టల్ ను నిర్మిస్తున్నామన్నారు. ఇప్పటికే బీసీ, ఎస్సీ హాస్టళ్ల మరమ్మతులు చేపట్టామన్నారు. సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు అమలు చేశామని, సంక్షేమంతో పాటు సంపద సృష్టిస్తున్నామని, ఉపాధి కల్పిస్తున్నామని వెల్లడించారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొస్తున్నామన్నారు. జగన్ అయిదేళ్ల పాలనలో జరగని అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలం లోనే చేసి చూపించామని మంత్రి సవిత తెలిపారు. సీఎం చంద్రబాబు సమర్థ నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి చూసి జగన్, ఆయన పార్టీ నాయకులు ఓర్వలేకపోతున్నారన్నారు. రప్పా..రప్పా... అంటూ అధికారులను, కాంట్రాక్టర్లను, పెట్టుబడిదారులను కూడా బెదిరిస్తున్నారన్నారు. వారి బెదిరింపులకు ఎవరూ బెదిరిపోరన్నారు. వారు ఎంత రెచ్చగొట్టినా, కూటమి ప్రభుత్వం సంయమనం పాటిస్తోందన్నారు. ఇప్పటి కైనా జగన్ పద్ధతి మార్చుకోవాలని, కూటమి ప్రభుత్వం విషం కక్కడం మానుకోవాలని, అభివృద్ధికి సహకరించాలని మంత్రి సవతి హితవు పలికారు. సొంత కార్యకర్తలనే వేధించిన చరిత్ర నీది...అప్పులు, జింక, పశు మాంసాల పేరుతో సొంత కార్యకర్తల పైనే కేసులు పెట్టి వేధించిన చరిత్ర నీదని మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ పై మంత్రి సవిత ఫైరయ్యారు. అయిదేళ్లలో కళ్యాణదుర్గంలో చేసిన అభివృద్ధి పై తాను చర్చకు సిద్ధంగా ఉన్నానని, డేట్ చెప్పు వస్తానని మంత్రి సవిత సవాల్ విసిరారు. 18 నెలల కాలంలో పెనుకొండ నియోజక వర్గంలోనూ, బీచగానిపల్లిలో చేపట్టిన అభివృద్ధి పైనా చర్చకు రెడీ అని స్పష్టంచేశారు. వలస పక్షుల మాటలను పెనుకొండ నియోజక వర్గ ప్రజలు పట్టించు కోరన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో బీచిగానిపల్లి వాసులు పాల్గొన్నారు.



# తెలుగు భాషకు, సంస్కృతికి వన్నె తెచ్చిన మహనీయుడు శ్రీ కృష్ణదేవరాయలు.





- ప్రజల మనోభావాలను అనుసరించే ఏ నాయకు డైనా పనిచేయాలి.
- మహానుభావులకు కులం, జాతి, మతం వర్తించవు.
- శ్రీ కృష్ణదేవరాయల జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

**కొత్తపేట, పెన్ సత్తా, జనవరి 17:** ఆంధ్రభోజ బిరుదాంకితుడు, విజయనగర చక్రవర్తి, సాహితీ సమరాంగణ సార్వభౌమ, కళలకు, సాహిత్యానికి, తెలుగుభాషకు పెద్ద పీట వేసిన చక్రవర్తి శ్రీ కృష్ణ దేవరాయలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొనియాడారు. కొత్తపేట కాపు కళ్యాణ మండపంలో శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలు, 9 వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన జనసేన ఇంచార్జి బండారు శ్రీనివాస్, ఆకుల రామకృష్ణ పాల్గొని శ్రీకృష్ణదేవరాయల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పౌరుష ప్రతాపాలకు శ్రీకృష్ణదేవరాయలు ప్రతీక అన్నారు. దేశభాషలందు తెలుగు లెస్స అని తెలుగు ఘనతను చాటిన ధీరోదాత్తుడని కొనియాడారు. ఆయన పాలనలో వీథుల్లో రత్నాలు రాశులుగా పోసి అమ్మేవారని అన్నారు. భువన విజయం నిర్వహించి అష్టదిగ్గజాలనే కవులను పోషించిన మహా చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు కీర్తి తెలుగు జాతి ఉన్నంతవరకు చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. అల్లసాని పెద్దన, నంది తిమ్మన, మహాకవి ధూర్జటి, తెనాలి రామకృష్ణ వంటి కవులు ఆయన పోషణలో తెలుగు భాషకు ఎంతో సేవ చేశారని కీర్తించారు. అటువంటి మహనీయుని గౌరవించుకోవడం మనందరి కర్తవ్యం అన్నారు. మహానుభావులకు కులం, జాతి, మతం వర్తించవని తెలిపారు. ప్రజల మనోభావాలు, ప్రజల అభీష్టాలను అనుసరించే ఏ నాయకుడైనా పనిచేయాలని ఆయన అన్నారు. ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా పనిచేసే వారు చరిత్ర హీనులవుతారు. కృష్ణదేవరాయలను అవమానించడం అంటే తెలుగు భాషను అవమానించడమేనని అన్నారు. తెలుగు భాష, సంస్కృతుల గౌరవం పెరిగేలా కృష్ణ దేవరాయలను గౌరవించుకుంటామని తెలిపారు.

# కనకమహాలక్ష్మి తీర్థానికి భారీ ఏర్పాట్లు





ఉత్సవ కమిటీ చైర్మన్ కొటారు సాంబశివరావు .

**యలమంచిలి, పెన్ సత్తా, జనవరి 17:** ఈ నెల 19 న సోమవారం ధర్మవరం కనకమాలక్ష్మి అమ్మవారి తీర్థ మహొత్సవానికి భారీ ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్సవకమిటీ చైర్మన్ కొటారు సాంబశివరావు తెలిపారు. శనివారం గుడి వద్ద పత్రికా సమావేశంలో వివరాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర లో ప్రసిద్ధిగాంచిన కనకమాలక్ష్మి అమ్మవారి తీర్థానికి అనేక ప్రాంతాల నుండి భక్తులు హాజరవుతారు అన్నారు. వారిని ఆకట్టుకునేందుకు స్టేజి ప్రోగ్రాములు, డాన్స్ బేబీ డాన్సులు, చింతామణి నాటకం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ తమ సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మడుగుల సత్యనారాయణ, కొఠారి కొండబాబు, కొఠారి నరేష్, కొట్టూరు సూర్య ప్రకాష్, తాటిపాకల నాని, గొల్లవిల్లి చిన్నాజీ, తుంపాల దుర్గాప్రసాద్, కొసిరెడ్డి నాగు, తుంపాల రాజారావు, పిల్లా రాము ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కొమ్మినేనికి టైమ్స్ ఆఫ్ ఇండియా పురస్కారం గర్వకారణం ప్రత్తిపాటి

- ప్రముఖ వైద్యులు కొమ్మినేని శంకర్ రావును ఘనంగా సన్మానించిన మాజీ మంత్రి.



**చిలకలూరిపేట, పెన్ సత్తా, జనవరి 17:** కొమ్మినేని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వ్యవస్థాపకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ కొమ్మినేని శంకర్ రావు కి టైమ్స్ ఆఫ్ ఇండియా గౌరవ పురస్కారం లభించడం నియోజకవర్గ, జిల్లా ప్రజలకు ఎంతో గర్వకారణమని మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శనివారం స్థానిక కొమ్మినేని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్యులు కొమ్మినేని శంకర్ రావు ని మర్యాద పూర్వకంగా కలిసిన ప్రత్తిపాటి, ఆయన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ప్రజలు గర్వించే స్థాయిలో కొమ్మినేని మరిన్ని అవార్డులు, పురస్కారాలు పొందాలన్నారు. వైద్యసేవల్లో కొమ్మినేని శంకర్ రావు అందించిన సేవలకు గుర్తుగా ప్రముఖ ఆంగ్ల దినపత్రిక టైమ్స్ ఆఫ్ ఇండియా పురస్కారం అందజేయడం పై ఎంతో సంతోషంగా ఉందని, ఆ పురస్కారం రాష్ట్ర వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ చేతుల మీదుగా మాకు ఆప్తులైన శంకర్ రావు అందుకోవడం ఎంతో సంతృప్తినిచ్చిందని ప్రత్తిపాటి తెలిపారు. ప్రజలు మెచ్చేలా వారికి నాణ్యమైన వైద్యసేవలు అందిస్తున్న కొమ్మినేని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, చిలకలూరిపేటలో నంబర్ -1 వైద్యశాలగా పేరు పొందిందన్నారు. ప్రజలందరి చేత మా డాక్టర్ అని పిలిపించుకునే గొప్ప వైద్యులుగా శంకర్ రావు పేరు ప్రఖ్యాతులు పొందారని, ఆయన భవిష్యత్ లో మరిన్ని జాతీయస్థాయి అవార్డులు సాధించి, ఇక్కడి ప్రజలందరూ గర్వించే స్థాయిలో నిలవాలని ప్రత్తిపాటి ఆకాంక్షించారు.
కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, మక్కెన నరసింహారావు, కంచర్ల శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యం కోసం వచ్చే రోగులను డబ్బులు అడిగితే కఠిన చర్యలు.

- కెజీహెచ్ ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్.





**విశాఖపట్నం, పెన్ సత్తా, జనవరి 17**: కేజీహెచ్ లో వైద్యం కోసం వచ్చే రోగులను ఎవరైనా డబ్బులు అడిగితే, అటువంటి వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. కేజీహెచ్ లో శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అత్యవసర వైద్య విభాగము, బర్నింగ్ వార్డ్, శరీర పునర్నిర్మాణ శస్త్ర చికిత్స విభాగము తదితర విభాగాలను తనిఖీ చేసి రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేజీహెచ్ లో ట్రీట్ మెంట్ కు డబ్బులు అడిగినట్టు రోగి బంధువులు తనకు తెలిపారని, ఈ విషయ మై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని కేజీహెచ్ సూపరిండెండెంట్ ను ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎవరైనా డబ్బులు అడిగితే చర్యలు తప్పవని, రోగులు సిబ్బంది ఎవరికీ డబ్బులు ఇవ్వరాదని పేర్కొన్నారు. కేజీహెచ్ లో ఉచితంగా వైద్యం లభిస్తుందని తెలియజేసే బోర్డులు పెట్టాలని సిబ్బందిని ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో కేజీహెచ్ సూపరిండెండెంట్ ఐ.వాణి, పరిపాలన అధికారి బి.వి.రమణ, ఆర్ఎంవో బంగారయ్య, ఇతర విభాగాల వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు నిత్యావసర వస్తువులు, చీరలు పంపిణీ



**అనకాపల్లి, పెన్ సత్తా, జనవరి 17:** కన్యకా పరమేశ్వరి దేవి ఆశీస్సులతో ప్రముఖ వ్యాపారవేత్త, సిద్ధ లింగేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ నుదురుపాటి తాతాజీ జన్మదినం సందర్భంగా శనివారం చిన్న వీధిలో తన సొంత నిధులతో నిర్మించిన కళ్యాణ మండపంలో జన్మదిన, షష్టిపూర్తి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిరుపేదలకు నిత్యావసర వస్తువులు, చీరలు, బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది 61 సంవత్సరాల పూర్తి చేసిన సందర్భంగా 62 మంది నిరుపేదలకు నిత్యావసర వస్తువులు, బట్టలు పంపిణీ జరిగిందన్నారు. ప్రతి ఏడాది తను ఎన్ని సంవత్సరాలు వస్తే అంతమందికి సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు, కన్యకా పరమేశ్వరి దేవస్థానం సంఘం, జానకిరామ చారిటబుల్ ట్రస్ట్, వాసవి వెల్ఫేర్ అసోసియేషన్, వైశ్య యువజన సంఘం, వాసవి క్లబ్, వాసవి స్వయంసేవ ట్రస్ట్, రామాలయం సభ్యులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## హరిత సైనికులు మన పచ్చని భవిష్యత్తు కోసం

- 50 వేల నారు మొక్కలు పంపిణీ.
- పుడమి పచ్చదనంతో కళకళలాడాలి.
- శ్రీనివాస రాజమణి, ప్రోగ్రామ్ ఆఫీసర్, ఎస్ ఆర్ యు, జివిఎంసి.





**విశాఖపట్నం, పెన్ సత్తా, జనవరి 17:** హరిత సైనికులు మన పచ్చని భవిష్యత్తు కోసం అనే ఆలోచన తో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ ఏర్పాటు చేసిందని ఎస్ ఆర్ యు, జివిఎంసి ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీనివాస రాజమణి అన్నారు. ఈ మేరకు ముక్కనుమ సందర్భంగా విశాఖపట్నంలో రైల్వే స్టేషన్ కు దగ్గరలో ఉన్న 150 సంవత్సరాల మర్రి చెట్టు వద్ద శనివారం ఉదయం గ్రీన్ సోల్జర్స్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేసి 50 వేల నారు మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పుడమి పచ్చదనంతో కళకళలాడాలని అందుకు హరిత సైనికులు కృషి అవసరం అన్నారు. ప్రజలు అందరూ ఆరోగ్యంగా, హాయిగా, ఆదాయవంతంగా జీవించటానికి హరిత కృషి చేయాలి అనే ఆలోచన తో ఏర్పాటు చెసారన్నారు. ఇందులో చేరే యువత తమ స్వశక్తితో ఎదిగేలా శిక్షణ ఇవ్వడానికీ, శిక్షణ పొందిన తర్వాత స్వంతంగా జీవించడానికి ఉపాధి కల్పన. వీరి ద్వారా నిరుపేదలను, దారీ తెన్నూ లేని వారికి గుర్తించి చేయూత ఇవ్వడం కూడా చేపడతారన్నారు. అలాగే సమస్త జీవరాశినీ కాపాడటానికి, హాయిగా జీవించటానికి, ఎవరికి వారు తమ ఇంటి వద్ద ఆకుకూరలు, కూరగాయలు పండించుకునెందుకు హరిత సైనికులు కృషి చేసే విధంగా గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ శిక్షణ ఇస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం మాట్లాడుతూ గ్రీన్ సోల్జర్స్ కోసం పలువురు మిత్రులు, సంస్థలు, శాస్త్రవేత్తలు, ప్రభుత్వ శాఖలతో కలిసి గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ కృషి చేస్తుంది అన్నారు.ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించడానికి హరిత సైనికుల కృషి అవసరం అని పేర్కొన్నారు.

భవిష్యత్తు తరాలు హాయిగా జీవించడానికి హరిత సైనికుల కృషి అవసరమని ,అందుకే గ్రీన్ సోల్జర్స్ యువతకు రోల్ మోడల్స్ గా తయారు చేయాలి అన్నది గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ ఆలోచన అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శివలక్ష్మి, యాక్షన్ ఎయిడ్ కర్ణాటక ప్రోజెక్ట్స్ సంస్థ అనకాపల్లి హెచ్ ఆర్ డి ఐ కృష్ణ కుమారి, గ్రీన్ వాలంటీర్ జె రాజేశ్వరి, భూపేష్ నగర్, కొబ్బరి తోట ప్రాంతానికి చెందిన యువతులు, విద్యార్థులు, ఇంటి వద్ద ఆకుకూరలు కూరగాయలు పండించుకునె వారు పాల్గొన్నారు.

## గౌరీ పరమేశ్వరి మహెూత్సవం ఈ నెల 24 న



**అనకాపల్లి, పెన్ సత్తా, జనవరి 17:** అనకాపల్లి లో ప్రసిద్ధి చెందిన, 175 సంవత్సరాల చరిత్ర కలిగిన వేల్పులు వీధి గౌరీ పరమేశ్వరి మహెూత్సవం ఈ నెల 24 వ తేదీ శనివారం జరుగుతుందని ఉత్సవ కమిటీ చైర్మన్ గరికి వెంకట్రావు తెలియజేశారు. శనివారం జనసేన పార్టీ కార్యాలయంలో మాజీమంత్రి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ

గౌరీ పరమేశ్వరుల మహెూత్సవం కరపత్రాన్ని, గోడపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సంబరానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆయన ఉత్సవ కమిటీ సభ్యులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సెక్రటరీ నానేపల్లి రవి, కోశాధికారి పోతల రమణ, ఉత్సవ కమిటీ సభ్యులు, వేల్పుల వీధి పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులు చిన్నా కి సత్కారం





**పరవాడ, పెన్ సత్తా, జనవరి 17:** మండలం తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులు వియ్యపు చిన్నా కి పెదముషిడివాడ పంచాయతీ శివారు నక్కవానియపాలెం గ్రామం తరుపున కూటమి నాయకులు అందరూ కలిసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ టిడిపి పార్టీ కోసం అహర్నిశలు వియ్యపు చిన్నా కష్టపడి పనిచేశారని పేర్కొన్నారు. అనంతరం వియ్యపు చిన్నా మాట్లాడుతూ మండలంలో స్థానిక సంస్థలు లో గెలుపు లక్ష్యంగా మీకోసం పని చేస్తాను అని, మండలంలో టిడిపి పార్టీ ను మరింత బలోపేతం చేయటానికి తన వంతు కృషి చేస్తాను అని తెలియజేశారు. పార్టీలో అందరినీ కలుపుకుని ముందుకు వెళతాను అని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ఓమ్మి వెంకటరావు (ఎంపీటీసీ), నారపిన్ని అప్పారావు (తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు), బంధం వెంకట రమణ (అనకాపల్లిజిల్లా బీసీ. సెల్ (ప్రెసిడెంట్ ), ఓమ్మి అప్పారావు (టిడిపి గ్రామ కమిటి అధ్యక్షులు), నారపిన్ని నాగలక్ష్మి (ప్రధాన కార్యదర్శి), నారపిన్ని సంతోష్, మడక ప్రసాద్ (వార్డు మెంబర్ జనసేన), రావాడ శివ శంకర్ (జనసేన నాయకులు), మడక గౌరి (జనసేన వీరమహిళ), నారపిన్ని గణేష్, నారపిన్ని నాగేశ్వర రావు, నారపిన్ని సంతోష్ నాయుడు, మజ్జి బాలకృష్ణ, మజ్జి అప్పారావు, పల్లా నాగేంద్ర, ఏదురు రాజు, బలిరెడ్డి అచ్యుత్, నారపిన్ని ప్రసాద్, నారపిన్ని మోహన్ రావు, నారపిన్ని అప్పారావు, గట్టా సూరిబాబు, గట్టా భాస్కర్, గట్టా వెంకటేశ్, దాసరి మహేశ్, బలిరెడ్డి ప్రసాద్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తొలి వందే భారత్ స్లీపర్ రైలుకు జెండా ఊపిన ప్రధాని మోదీ





**మాల్దా: పెన్ సత్తా, జనవరి 17:**దేశంలోనే తొలి వందే భారత్ స్లీపర్ రైలు ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారం నాడు ప్రారంభించారు. పశ్చిమ బెంగాల్ పర్యటనలో భాగంగా మాల్దా టౌన్ రైల్వే స్టేషన్ నుంచి హౌరా-గువాహటి(కామాఖ్య) మధ్య రాకపోకలు సాగించే స్లీపర్ రైలుకు పచ్చజెండా ఊపారు. గువాహటి(కామాఖ్య)-హౌరా మధ్య నడిచే వందే భారత్ స్లీపర్ రైలునూ వర్చువల్ గా జెండా ఊపి ఆయన ప్రారంభించారు. పశ్చిమ బెంగాల్, అస్సాంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా పలు రైళ్లు, రోడ్డు ప్రాజెక్టులను ప్రధాని జాతికి అంకితం చేయనున్నారు. మాల్దాలో జరుగనున్న బహిరంగ సభలో రూ.3,250 కోట్ల విలువ చేసే రైల్, రోడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులను కూడా ప్రారంభించనున్నారు. కాగా మోడ్రన్ ఇండియాలో పెరుగుతున్న రవాణా అవసరాలకు అనుగుణంగా అత్యాధునిక ఫీచర్లతో వందే భారత్ స్లీపర్ రైలును డిజైన్ చేశారు. మేక్ఇన్ ఇండియా ప్రోగ్రాంలో భాగంగా భారత్ లోనే వీటి డిజైన్, తయారీ చేపడుతున్నారు. 16 బోగీలు, 823 మంది ప్రయాణికులతో సుమారు 180 కిలో మీటర్ల వేగంతో ఈ రైలు ప్రయాణిస్తుంది. ఇందులో అడ్వాన్స్‌డ్ సేఫ్టీ ఫీచర్లు ఉన్నాయి. వేగం, సురక్షితం, మరిన్ని సదుపాయాలతో సుదూర ప్రయాణాలను సాగించనుంది. ఈ రైలుతో హౌరా-గువాహటి(కామాఖ్య) మార్గంలో సుమారు 2.5 గంటల ప్రయాణ సమయం తగ్గుతుంది. కాగా జనవరి 18 న హుగ్లీ జిల్లా లోని సింగూరు వద్ద రూ.830 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టు లను మోదీ ప్రారంభిస్తారు. మరికొన్నింటికి శంకుస్థాపనలు చేస్తారు.

# గణతంత్ర దినోత్సవం వేళ ఉగ్ర ముప్పు పై నిఘావర్గాల హెచ్చరిక

**దిల్లీ, పెన్ సత్తా, జనవరి 17:** గణతంత్ర దినోత్సవం-2026 సందర్భంగా అన్నీ రాష్ట్రాలకు భద్రతా సంస్థలు హై అలర్ట్ ప్రకటించాయి. ముఖ్యంగా దేశ రాజధాని దిల్లీని లక్ష్యంగా చేసుకుని ఉగ్రదాడి జరిగే అవకాశముందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఖలిస్థానీ, బంగ్లాదేశ్ కేంద్రంగా పనిచేసే ఉగ్ర గ్రూపులు దిల్లీ, హరియాణా, పంజాబ్, ఉత్తర్ ప్రదేశ్, రాజస్థాన్, ముంబై, హైదరాబాద్ సహా పలు ప్రధాన నగరాల్లో దాడులకు పాల్పడే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ బ్యూరో(ఐబి) హెచ్చరించింది. ఆయా నగరాల్లోని రద్దీగా ఉండే ప్రదేశాల్లో ఉగ్రమూకలు గగనతలం నుంచి డ్రోన్ల ద్వారా దాడులు జరిపే అవకాశముందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఈ నేపథ్యంలో దిల్లీ లోని ముఖ్య ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహిస్తూ నిఘా పెంచారు అధికారులు. ఇప్పటికే సుమారు 50,000 మందికి పైగా పోలీసులు, 65 కంపెనీల పారామిలిటరీ దళాలు దిల్లీలో మోహరించారు. గణతంత్ర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాల భద్రతా బలగాలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు ఇంటెలిజెన్స్ బ్యూరో పేర్కొంది.




# హత్యా రాజకీయాలకు పుట్టిల్లు వైసీపీ మంత్రి గొట్టిపాటి



**ప్రకాశం జిల్లా, పెన్ సత్తా, జనవరి 17:**వైసిపి అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఫ్యాక్షన్ రాజకీయం పల్నాడు ప్రాంతాన్ని ఇంకా వెంటాడుతోందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విమర్శించారు. రాష్ట్రంలో హత్యా రాజకీయాలకు వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పేటెంట్ రైట్స్ తీసుకున్నట్లుగా వ్యవహరిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో పల్నాడు ప్రాంతాన్ని పూర్తిగా వల్లకాడుగా వైసీపీ మార్చిందని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో ముందుకు తీసుకెళ్తుంటే, ఆ పురోగతిని వైసీపీ ఓర్వలేక పోతోందన్నారు. జగన్ మాదిరిగా హత్యా రాజకీయాలు కూటమి ప్రభుత్వ విధానం కాదని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. తప్పు చేసిన ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని, చట్టం తన పని తాను చేస్తుందని అన్నారు. ప్రకాశం జిల్లా దర్శిలో సహచర మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి తో కలిసి మంత్రి గొట్టిపాటి శనివారం పర్యటించారు. ముందుగా ఇరువురు మంత్రులు దర్శిలో రూ. 4.19 కోట్లతో నిర్మించనున్న విద్యుత్ శాఖ డీఈ కార్యాలయానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ముండ్లమూరు మండలం ఉల్లగల్లులో రూ. 3.90 కోట్లతో నిర్మాణం చేపట్టనున్న 33 ల 11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ కు భూమి పూజ చేశారు. ఉల్లగల్లు లోనే స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. తరువాత పసుపుగల్లు గ్రామంలో నిర్మాణం పూర్తయిన బస్ షెల్టర్ ను మంత్రులు ప్రారంభించారు. ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ అనంతరం ఉల్లగల్లులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రులు మాట్లాడారు. ప్రస్తుతం ఆస్తులు కాపాడు కోవడానికి మాత్రమే నాయకులు రాజకీయ పార్టీలు పెడుతున్నారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విమర్శించారు. 40 ఏళ్ల క్రితమే అప్పటి సీఎం అంజయ్య కు జరిగిన అవమానం పై పోరాడటానికి తెలుగు వాడి ఆత్మ గౌరవం కోసం తెలుగుదేశం పార్టీని ఎన్టీఆర్ స్థాపించారని వెల్లడించారు. నాలుగు దశాబ్దాల క్రితం ప్రవేశ పెట్టిన రెండు రూపాయిలకే కిలో బియ్యం పథకాన్ని ఏ ప్రభుత్వం అధికారం లోకి వచ్చినా కొనసాగిస్తుందన్నారు. వీటితో పాటు పేదలకు ఇళ్లు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, గురుకుల పాఠశాలల ఏర్పాటు వంటి పథకాలు దేశంలోని అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచి చరిత్ర సృష్టించాయని, అవి ఎంత గొప్ప పథకాలో అందరికీ అర్థం అయ్యాయని మంత్రి గొట్టిపాటి కొనియాడారు. సినిమా రంగ మైనా, రాజకీయ మైనా ఎన్టీఆర్ కు పోటీ ఎన్టీఆరే అన్నారు. 13 వేల కోట్ల రూపాయిల పెట్టుబడి సీఎం చంద్రబాబు పై నమ్మకంతో నేడు (శనివారం) కాకినాడలో రూ.13 వేల కోట్ల గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఎన్టీఆర్ బాట లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా నడుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళ్తున్నారని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. గోదావరి, కష్ణా నదులను అనుసంధానించడమే కాకుండా, పోలవరాన్ని 84 శాతం పూర్తి చేశారని తెలిపారు. రాజధాని అమరావతి నిర్మాణం పూర్తవ్వాలన్నా, భావితరాలకు మంచి భవిష్యత్తు కావాలన్నా చంద్రబాబు అధికారంలో ఉండాలన్నారు. ఒక వైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే, ప్రతి రైతు కుటుంబం లోనూ ఒక ఉద్యోగి ఉండాలన్న లక్ష్యంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. కలిసికట్టుగా టీడీపీ బలోపేతానికి కృషి చేద్దాం: భేదాభిప్రాయాలు పక్కన పెట్టి తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కార్యకర్తలకు, స్థానిక నేతలకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పిలుపు నిచ్చారు. జిల్లాలోని ఎమ్మెల్యేలు, మంత్రులు అందరూ కలిసి కట్టుగా కార్యక్రమాల్లో పాల్గొంటూ జిల్లా అభివృద్ధికి పాటు పడుతున్నామన్నారు. స్థానిక నేతలు, కార్యకర్తలు దీనిని స్ఫూర్తిగా తీసుకోవాలని మంత్రి కోరారు. అదే విధంగా వ్యక్తిగత సమస్యలను పార్టీతో ముడిపెట్టవద్దని ఆయన సూచించారు. ఎవరూ ముందుకు రాని సమయంలో ప్రకాశం జిల్లాలో ఐదారు లక్షల మందితో మహానాడు పెట్టి విజయవంతం చేసిన విషయాన్ని మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా గుర్తు చేశారు. అద్దంకి రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చంద్రబాబు నాయుడు చొరవతోనే జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో దర్శి నియోజకవర్గంలో గొట్టిపాటి లక్ష్మిని గెలిపించడంతో పాటు ప్రకాశం జిల్లాలో టీడీపీ పూర్తి స్థాయి విజయానికి ఇప్పటి నుంచే కృషి చేయాలని మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నేతలతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్ద వంగర రైతు వేదికలో వ్యాసరచన పోటీలు





**పెన్ సత్తా, జనవరి 17:**ఈరోజు పెద్ద వంగర మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ లో చదివే విద్యార్థులకు వ్యాసరచన పోటీలు రోడ్డు ప్రమాదాలు కావడానికి కారణం వాటి నివారణ చర్యలు విద్యార్థులు మరియు ప్రజల పాత్ర అనే అంశంపై నిర్వహించడం జరిగింది. వివిధ పాఠశాలల నుంచి 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బి శ్రీనివాస్ పెద్దవంగర ఎస్సై ప్రమోద్ కుమార్ వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను వీడాలి

- సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్
- లేబర్ విబి రామ్ జి చట్టం జాతీయ విత్తన విద్యుత్ సవరణ బిల్లులను రద్దు చేయాలి



**పెన్ సత్తా, జనవరి 17:**కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు వ్యవసాయ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ లేబర్ కోడ్స్ విబి రామ్ జి చట్టాన్ని నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కార్మిక కర్షక పోరు యాత్ర జీప్ జాత నేడు నర్సింహులపేట మండల కేంద్రానికి వచ్చిన సందర్భంగా ఈ కార్యక్రమంలో మందుల యాకూబ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విబి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని పంటలకు కనీసం మద్దతు ధరల చట్టం చెయ్యాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గునిగంటి రాజన్న, సమ్మెట రాజమౌళి, అలువాల వీరయ్య, నల్లపు సుధాకర్, నాగన్న, యాదగిరి, మల్లయ్య, ఎండి ఉస్మాన్ అలీ, లలిత తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20న చలో ఇందిరా పార్క్



**పెన్ సత్తా, జనవరి 17:** ఉద్యమ కళాకారుల పోరు దీక్ష..

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలంలో ఉద్యమ కళాకారుల పోరు దీక్ష పోస్టర్ ను ఉద్యమ కళాకారుల సంఘం అడ్డగూడూరు మండల అధ్యక్షులు దప్పు మల్లేష్ గారి ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గిలకత్తుల రమేష్ గౌడ్ పాల్గొని పోస్టర్ ని విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించి ప్రజలకు జరుగుతున్నటువంటి అన్యాయాలపై ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తున్నటువంటి కళాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినట్టుగా సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు ఇవ్వాలని ఈనెల 20న ఇందిరాపార్క్ వద్ద ఉద్యమ కళాకారుల పోరు దీక్ష కార్యక్రమాన్ని ఉద్యమ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది, రాష్ట్ర అధ్యక్షుడు దరువు అంజన్న చైర్మన్ అనువోజు వెంకటేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరేకంటి కిరణ్ గార్ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. కావున అందరూ విచ్చేసి విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మందకృష్ణ మాదిగ గారు బీసీ సంక్షేమ సంఘం జాజుల శ్రీనివాస్ గౌడ్ విమలక్క ఏపూరి సోమన్న తదితరులు పాల్గొన్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీవీఎన్ ఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బాలెంల నరేందర్ మహారాజ్. దళిత సంఘం నాయకులు బాలెంల సురేష్, పోలెపాక అబ్బులు, మేకల పవన్, బోడ సామేలు, ఇటీకాల లింగయ్య. తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత ప్రమాణాలను విధిగా పాటించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి





**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పెన్ సత్తా, జనవరి 17:** రోడ్డు ప్రమాదాల నివారణలో తెలంగాణ ప్రభుత్వం పది రోజుల పాటు నిర్వహించే "అరేయ్ అలైవ్ క్యాంపెయిన్ -2026" లో భాగంగా రెండవ రోజు మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రోడ్డు భద్రత ప్రమాణాలను విధిగా పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆకాంక్షించారు. జిల్లా డిఆర్వొ, ఏసిపి, ట్రాఫిక్ ఎస్ఐ లతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వాహనం కలిగియున్న ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్సు, ఫిట్నెస్ పర్మిట్, పొల్యూషన్ చెక్, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసిపి వెంకట రెడ్డి మాట్లాడుతూ పౌరుల పరివర్తన మరియు పౌర సమాజ అవగాహన రోడ్డు భద్రతలో కీలకమని అన్నారు. భారతదేశంలో కేవలం 2025 సం.కి గాను ఐదు లక్షల పైన రోడ్డు ప్రమాదాలు జరిగాయని,అందులో 2 లక్షల వరకు మరణాలు ఉన్నాయి అన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన సందేహాలను ఉద్యోగులకు నివృత్తి పరిచారు మరియు "రహదారి భద్రత ప్రతిజ్ఞ" ను ఉద్యోగులచే చేయించారు. అలాగే, షామీర్పేట్ సిఐ శ్రీనాథ్ మాట్లాడుతూ మనం చేసే చిన్న చిన్న నిర్లక్ష్యాలు హెల్మెట్ స్ట్రాప్ ఫిక్స్ చేసుకోకపోవడం, సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం వలన మన కుటుంబాలకి తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తాయని అన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంక్ ఒ డ్రైవ్, రాంగ్ లేన్ డ్రైవింగ్ చేయడం వల్ల జరిగే నష్టాలను వివరించారు. ట్రాఫిక్ ఎస్ఐ నవీన్ రెడ్డి మాట్లాడుతూ స్పీడ్ మరియు సేఫ్టీ ప్రమాణాలు అందరూ తెల్సుకొని మన చుట్టూ ఉన్న అందరికీ తెలియచెప్పడం ప్రభుత్వ ఉద్యోగులుగా మన బాద్యత అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వివిధ శాఖల అధికారులు మరియు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లాటరీ పద్ధతిన మహిళా రిజర్వేషన్లను ప్రకటించిన కలెక్టర్ మన చౌదరి

జిల్లా లోని మున్సిపల్ ఎన్నికలకు మహిళా రిజర్వేషన్లను లాటరీ ద్వారా ఖరారు చేసిన జిల్లా కలెక్టర్ మను చౌదరి.





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పెన్ సత్తా, జనవరి 17:**త్వరలో జరుగబోయే ఎల్లంపేట్, మూడుచింతలపల్లి,అలియాబాద్ మున్సిపల్ ఎన్నికలకు గాను రిజర్వేషన్లను ఖరారు చేసి ప్రకటించేందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో శనివారం ఉదయం 11గంటలకు జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి,డిఆర్ఓ హరిప్రియలతో కలిసి జిల్లా కలెక్టర్ మను చౌదరి సమావేశమయ్యారు. ఎల్లంపేట్ 24 వార్డ్ లు, మూడుచింతలపల్లి 24 వార్డ్ లు, అలియాబాద్ 20 వార్డుకు గాను ఎస్ టి, ఎస్ సి, బీసీ,ఉమెన్ రిజర్వేషన్లను ప్రణాళికా శాఖ వారు ఆమోదించిన సోషియో, ఎకనామిక్, ఎడ్యుకేషన్, ఎంప్లాయ్మెంట్, పొలిటికల్ మరియు కాస్ట్ (ఎస్ఈఈపీసీ) సర్వే, 2024 ననుసరించి లాటరీ పద్ధతిన రిజర్వేషన్ల వివరాలను కలెక్టర్ ప్రకటించారు మరియు ఇందుకు సంబంధిశీచిన గజిట్ ని విడుదల చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సాంబశివరావు, ఎల్లంపేట్, మూడుచింతలపల్లి,అలియాబాద్ మున్సిపల్ కమిషనర్లు,సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెంచికల్ పహాడ్ ఘాతుకం సభ్య సమాజానికే సిగ్గుచేటు

- నాలుగేళ్ళ చిన్నారి బాలికపై అత్యాచారం అమానుషం.
- కఠినంగా శిక్షించాలని ప్రజాసంఘాల డిమాండ్.

**పెన్ సత్తా, జనవరి 17:**ఐదురోజుల కిందట యాదాద్రి భువనగిరి జిల్లా, పెంచికల్ పహాడ్ లో 60సంవత్సరాల కామందుడైన వృద్ధుడు నాలుగు ఏళ్ళ చిన్నారి బాలికపై జరిగిన అత్యాచారాన్ని ప్రజా సంఘాలకు చెందిన ఇఫ్టూ జాతీయ కన్వీనర్ షేక్ షావలి, పిఓడబ్ల్యూ (విముక్తి) రాష్ట్ర కన్వీనర్ పెర్క సునీత, తెలంగాణ కళాకారుల వేదిక రాష్ట్ర నాయకులు తుమ్మ రాణి, టియుజేఏసి మహిళా విభాగం రాష్ట్ర నాయకులు సన్నాల సుచరిత శనివారం రోజు పంపిన ఒక పత్రిక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. 2026, జనవరి-17 న మేడ్చల్, జవహర్ నగర్ జీహేచ్ఎంస్, బాలాజీనగర్ లో భువనగిరి మండలంలో చిన్నారి పై జరిగిన అత్యాచార ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో ప్రజా సంఘాల సమావేశం జరిగింది. పెంచికల్ పహాడ్ కు చెందిన గ్రామ పెద్ద మనిషిగా, వామపక్ష పార్టీకి చెందిన స్థానిక నాయకుడిగా పేరున్న 60 సంవత్సరాల వ్యక్తి, ఇలాంటి దుర్మార్గమైన అమానుష ఘాతుకానికి పాల్పడడాన్ని ప్రజలు, ప్రజాస్వామికవాదులు తీవ్రంగా ఖండించాలని విజ్ఞప్తి చేశారు. సభ్య సమాజాన్ని తలదించుకునేలా వ్యవహారించిన ఇలాంటి వ్యక్తుల పట్ల ప్రభుత్వం, పోలీసులు కఠినంగా వ్యవహారించాలని డిమాండ్ చేశారు. వెంటనే సంభందిత బాధిత చిన్నారి కుటుంబాన్ని ఆదుకునేలా జిల్లా ప్రభుత్వ అధికారులు యుద్ధ ప్రాతిపదికన అన్ని విధాల తగిన ఆర్థిక, విద్య, వైద్యం, డబుల్ బెడ్ రూం, మూడెకరాల ప్రభుత్వ భూమి లాంటి చేయుత మరియు ఇతర సహాయ సహకారాలు అందేలా చూడాలని కోరారు. చాక్ లేట్స్, బిస్కెట్లు, ఆట వస్తువులు లాంటి ఆశ చూపి, ముక్కుపచ్చలారని అమాయక పసి పిల్లలపై అత్యాచారాలు, హత్యలు మానవత్వానికే మాయని మచ్చ అని అన్నారు. చావు బ్రతుకుల మధ్య ఉన్న చిన్నారి విషయాన్ని, కుటుంబ ఆవేదనను తెలంగాణ ఉద్యమ మహిళా విభాగం వెలుగులోకి తీసుకొచ్చి, సకాలంలో పాపకు వైద్యం అందేలా బాధిత కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించిన బాకారం లావణ్య కు ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



## మండల కేంద్రంలో సీఎం కప్ ఆటల పోటీలు ప్రారంభం



**పెన్ సత్తా, జనవరి 17:**ఈరోజు అడ్డగూడూరు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అడ్డగూడూరు నందు ఈనెల 28 నుండి 31 వరకు మండల స్థాయి సీఎం కప్ ఆటల పోటీల పోటీలు నిర్వహించబడును ఈ సందర్భంగా టార్చ్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకరయ్య, ఎంఈఓ సబిత, ఎంపీఓ ప్రేమలత, సూపరిండెంట్ దేవేందర్ రావు, జడ్.పి.హెచ్.ఎస్ హెడ్మాస్టర్ వేంకటాద్రి , కార్యాలయ సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఎట్టయ్య యాదవ్ పార్థివ దేహానికి మర్రి నిరంజన్ రెడ్డి నివాళులు..



**రంగారెడ్డి జిల్లా, మంచాల, పెన్ సత్తా, జనవరి 17:**మంచాల మండల పరిధిలోని చెన్నారెడ్డి గూడ గ్రామానికి చెందిన పగడాల ఎట్టయ్య యాదవ్ పార్థివ దేహానికి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచాల మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గరాములు, మంచాల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ముచ్చర్ల వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జెనిగే వెంకటేష్ యాదవ్, పగడాల రాములు, లక్ష్మణ్, శ్రీశైలం, వెంకటయ్య, వంగల బుగ్గరాములు, మాదగోని జంగయ్య గౌడ్, వంశీ నాయక్, ఎంఎన్ఆర్ యువసేన నాయకుడు ఓరుగంటి మహేష్ గౌడ్, బంధుమిత్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మకాలు లేక టెస్లా కార్ల ధరల తగ్గింపు




ప్రపంచ కుబేరుడు ఎలన్‌మస్క్‌కు చెందిన టెస్లా కార్లకు భారత్‌లో డిమాండ్ సన్నగిల్లింది. డెలివరీలు లేక దిగుమతి చేసుకున్న కార్ల నిల్వలు పెరిగిపోవడంతో ఏమి చేయలో తెలియక ఎలాగోలా అమ్ముకోవడానికి భారీ డిస్కౌంట్లను ప్రకటిస్తోంది. అమ్మకాలు ఊహించిన స్థాయిలో లేకపోవడంతో ఆ కంపెనీ విక్రయిస్తోన్న మోడల్ 'వై' పై ఏకంగా రూ.2 లక్షల వరకు డిస్కౌంట్ అందిస్తోన్నట్లు వెల్లడించింది. స్టాక్‌ను క్లియర్ చేసేందుకు ఈ మార్గాన్ని ఎంచుకుంది. గతేడాది టెస్లా 300 మోడల్ వై కార్లను దిగుమతి చేసుకోవగా.. అందులో మూడోవంతు కార్లు కూడా విక్రయం కాలేదు. కొన్ని నెలలుగా షోరూమ్‌లకే పరిమితమయ్యాయి. దీంతో ఈ కార్లను ఎలాగైనా విక్రయించాలని రూ.2 లక్షల వరకు వివిధ రూపాల్లో డిస్కౌంట్లు అందిస్తోందని బ్లూమ్‌బర్గ్ ఓ రిపోర్ట్‌లో తెలిపింది. భారత్‌లో ఈ మోడల్ ధరను రూ.60 లక్షలుగా నిర్ణయించింది. ఇదే ధరలో ఇతర లగ్జరీ కంపెనీల్లో మంచి మోడళ్లు లభించడంతో వినియోగదారులు అటువైపు మొగ్గు చూపుతున్నారు. ఇటీవల అంతర్జాతీయంగా టెస్లాను చైనా ఆటోమొబైల్ దిగ్గజం బివైడి అధిగమించింది. గడిచిన ఏడాది 2025 విక్రయాల్లో మొదటిసారిగా టెస్లాను బివైడి వెనక్కి నెట్టింది. ప్రపంచంలోనే అత్యధిక విద్యుత్ వాహనాలను విక్రయించిన సంస్థగా బివైడి రికార్డ్ సృష్టించింది. 2025లో గ్లోబల్‌గా టెస్లా 16.3 లక్షల యూనిట్లను డెలివరీ చేసింది. ఇది గత ఏడాదిలోని 17.3 లక్షల యూనిట్లతో పోలిస్తే 8.6 శాతం తగ్గుదల. మరోవైపు 2025లో బివైడి ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు 28 శాతం పెరిగి 22.6 లక్షల యూనిట్లకు చేరుకున్నాయి.

## స్మార్ట్‌ఫోన్‌లు మరింత ప్రియం?



ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల ధరలు మరింత పెరగనున్నాయి. స్మార్ట్‌ఫోన్, టివి, ల్యాప్‌టాప్ తదితర ఉత్పత్తుల ధరలు వచ్చే రెండు నెలల్లో భారీగా పెరగొచ్చని పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంస్థల నుంచి మెమొరీ చిప్స్‌కు భారీగా డిమాండే పెరగడమే ఇందుకు కారణం. ఇప్పటికే స్మార్ట్‌ఫోన్, ల్యాప్‌టాప్ ధరలు పెరిగాయి. టెలివిజన్ (టివి) కంపెనీలు కూడా ధరలు పెంచే కసరత్తులో ఉన్నాయని ఓ ఆంగ్ల మీడియా కథనం ప్రచురించింది. 2025 డిసెంబర్ త్రైమాసికంలో మెమొరీ చిప్స్ ధరలు ఏకంగా 50 శాతం మేరకు ఎగిశాయని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. జనవరి–మార్చి త్రైమాసికంలో మరో 40–50 శాతం పెంపు ఉంటుందని కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ అంచనా వేసింది. ఏప్రిల్–జూన్‌లో మరో 20 శాతం వరకు పెరగొచ్చని అంచనా వేసింది. 'వివో, నథింగ్ వంటి సంస్థలు తమ స్మార్ట్‌ఫోన్ ధరలను రూ.3,000 నుంచి రూ.5,000 వరకు పెంచాయి. సామ్‌సంగ్ వంటి కంపెనీలు పరోక్షంగా ఖర్చులు తగ్గించుకోవడానికి క్యాష్‌బ్యాక్‌లు, డిస్కౌంట్లను నిలిపివేశాయి. మెమొరీ ధరలు మరింత పెరిగే అవకాశం ఉండడంతో స్మార్ట్‌ఫోన్ కంపెనీలు ఆ మేరకు ధరల పెంపు చేపట్టవచ్చు.' అని కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ డైరెక్టర్ తరుణ్ పథక్ పేర్కొన్నారు. మెమరీ చిప్‌ల ధరలు 2026లో మరియు ఆ తర్వాతి ఏడాది కూడా భారీగా పెరిగే అవకాశం ఉంది. కొత్తగా ఆవిష్కరించే ఫోన్‌లలో ఆయా కంపెనీలు ఈ ధరల పెరుగుదలను సర్దుబాటు చేసినప్పటికీ.. ధర పెంచకుండా ఉండటానికి డిస్‌ప్లే వంటి ఇతర భాగాల నాణ్యతలో కంపెనీలు రాజీ పడవచ్చని తరుణ్ తెలిపారు.

## పీఎఫ్ డబ్బులు తీసుకునే కష్టాలకు చెక్.. యూపీఐ పిన్ ఎంటర్ చేస్తే డబ్బులు




దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 8 కోట్ల మంది ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఇఖఈూ) సభ్యులకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పేందుకు రెడీ అయింది. పీఎఫ్ ఖాతాల నుంచి డబ్బులు ఉపసంహరించుకునే ప్రక్రియను మరింత వేగవంతం, సులభతరం చేయాలనే లక్ష్యంతో యూపీఐ ఆధారిత విత్‌డ్రా విధానాన్ని ప్రవేశప కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ కొత్త విధానం 2026 ఏప్రిల్ నాటికి అమల్లోకి రానుంది. ప్రస్తుతం ఈపీఎఫ్ ఖాతా నుంచి డబ్బులు తీసుకోవాలంటే క్లెయిమ్ ఫారమ్‌లు సమర్పించడం, ఆధార్–బ్యాంకు లింకింగ్, ధృవీకరణ వంటి అనేక దశలను పూర్తి చేయాల్సి వస్తోంది. ఈ ప్రక్రియకు సాధారణంగా కొన్ని రోజులు, కొన్ని సందర్భాల్లో వారాలు కూడా పడుతోంది. అయితే యూపీఐ ఆధారిత వ్యవస్థ అమల్లోకి వస్తే ఈ మొత్తం ప్రక్రియ చాలా సులభంగా మారనుంది. సభ్యులు తమ పీఎఫ్ ఖాతాకు అనుసంధానమైన బ్యాంకు ఖాతాకు యూపీఐ పిన్ ఉపయోగించి నేరుగా డబ్బులు బదిలీ చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ కొత్త విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి ఈపీఎఫ్‌వో ప్రస్తుతం తన ఐటీ మౌలిక సదుపాయాల్లో కీలక మార్పులు చేస్తోంది. అవసరమైన సాఫ్ట్‌వేర్ అప్‌డేట్స్, భద్రతా ప్రమాణాల అమలు, బ్యాంకులు–యూపీఐ నెట్‌వర్క్‌తో సమన్వయం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. దీని వల్ల పీఎఫ్ క్లెయిమ్‌ల ప్రాసెసింగ్ సమయం గణనీయంగా తగ్గే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే ఈపీఎఫ్‌వో ఆటో–సెటిల్‌మెంట్ విధానాన్ని ప్రవేశపెట్టి సభ్యులకు మరింత సౌలభ్యం కల్పిస్తోంది. అనారోగ్యం, విద్య, వివాహం, గృహ నిర్మాణం వంటి అవసరాల కోసం చేసే పాక్షిక ఉపసంహరణ క్లెయిమ్‌లను మూడురోజుల్లోనే పరిష్కరిస్తున్నారు. ఈ విధానంలో గరిష్ట పరిమితిని గతంలో ఉన్న రూ.1 లక్ష నుంచి రూ.5 లక్షలకు పెంచడం ద్వారా సభ్యులకు మరింత ఆర్థిక స్వేచ్ఛను కల్పించారు. అలాగే.. పీఎఫ్ పాక్షిక ఉపసంహరణ నిబంధనలను కూడా ఈపీఎఫ్‌వో సరళీకరించింది. గతంలో ఉన్న 13 సంక్లిష్ట నియమాలను తొలగించి, వాటిని మూడు సులభమైన కేటగిరీలుగా విభజించింది. దీని వల్ల సభ్యులు తాము అర్హత కలిగిన మొత్తాన్ని సులభంగా అర్థం చేసుకుని విత్‌డ్రా చేసుకునే అవకాశం ఏర్పడింది. కొత్త నిబంధనల ప్రకారం.. సభ్యులు తమ ఇఖఈూ ఖాతాలో ఉన్న అర్హత బ్యాలెన్స్‌లో 100 శాతం వరకు ఉపసంహరించుకునే అవకాశం ఉంటుంది. అయితే, దీర్ఘకాలిక ఆర్థిక భద్రత దృష్ట్యా కనీసం 25 శాతం మొత్తాన్ని ఖాతాలో కొనసాగించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకంటే పీఎఫ్ ఖాతాపై ప్రస్తుతం 8.25 శాతం వడ్డీ రేటు వర్తిస్తుండటంతో పాటు చక్రవడ్డీ ప్రయోజనాలు కూడా అందుతాయి.

# నట సార్వభౌముడు ఎన్‌టిఆర్

**హైదరాబాద్** : తెలుగువారు 'అన్నగారు' అని అభిమానంతో, ప్రేమతో, ముద్దుగా పిలుచుకునే నందమూరి తారక రామారావు, అటు సినీరంగంలో అటు రాజకీయ రంగంలో మకుట రహిత మహారాజుగా ఖ్యాతిని ఆర్జించారు. తెలుగు, తమిళం, హిందీ భాషలలో కలిపి దాదాపు 400 చిత్రాలలో తన నటనా చాతుర్యాన్ని ప్రదర్శించారు. నటనకే పరిమితం కాక, పలు చిత్రాలను నిర్మించి, మరి ఎన్నింటికో దర్శకత్వం బాధ్యతలు చేపట్టారు. సినీ కళామతల్లి సేవలతో పాటు, ప్రజా సేవ కూడా చేయాలని నిర్ణయించుకొని, రాజకీయ పార్టీని స్థాపించి కేవలం తొమ్మిది మాసాల్లోనే ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ ఏకచ్ఛత్రాధిపత్యానికి తెరదించి, హస్తానికి అధికారాన్ని గతం చేసి, తెలుగుదేశం పక్షాన హస్తగతం చేసుకున్నారు. మూడు విడతలుగా ఏడు సంవత్సరాల పాటు అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేశారు.

పట్టుదలకు, క్రమశిక్షణకు మారుపేరుగా తెలుగు భాషకు, తెలుగు జాతికి, దేశవ్యాప్త గుర్తింపు తెచ్చిన బహుముఖ ప్రజ్ఞాశాలి, అఖిలాంధ్ర అందాల నటుడు నందమూరి తారక రాముడు. నాలుగు దశాబ్దాల సినీ ప్రస్థానంలో, పదమూడేళ్ల రాజకీయ జీవితంలో చిరస్మరణీయునిగా వెలుగొందారు ఆయన. ఎన్టీఆర్, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు"గా ఖ్యాతిగాంచారు. శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, సుయోధనుడు రావణుని వంటి పౌరాణిక పాత్రల తో బాటు వైవిధ్య భరిత సాంఘిక, జానపద చిత్రాలలో విభిన్న పాత్రలను పోషించారు. సాటిలేని మేటిగా "చిత్రసీమ రారాజుగా భాసిల్లిన స్థితప్రజ్ఞులు రామారావు, 44 ఏళ్ల సినీ ప్రస్థానంలో, 13 చారిత్రక, 55 జానపద, 186 సాంఘిక, 44 పౌరాణిక చిత్రాలతో పాటు పలు తెలుగు, తమిళ చలన చిత్రాలలో విభిన్న పాత్రలకు జీవం పోశారు. 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించి, కేవలం తొమ్మిది మాసాల కాల వ్యవధి లోనే, అప్పటి వరకు అప్రతిహతంగా కొనసాగిన కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడించి, ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా పగ్గాలు చేత బుచ్చుకుని, ఎనిమిదేళ్ళు ముఖ్యమంత్రిగా, ప్రజల హృదయాలలో స్థిర స్థానం పొందారు. 1923 మే న కృష్ణాజిల్లా పామూరు మండలం నిమ్మకూరులో లక్ష్మయ్య, వెంకట రామమ్మ దంపతులకు జన్మించి, తారక రాముని"గా నామాంకితులై, విజయవాడ మున్సిపల్ స్కూల్లో, తర్వాత ఎస్.ఆర్. ఆర్ కళాశాలలో చదివారు. "కవి సామ్రాట్" విశ్వనాథ సత్య నారాయణ తెలుగు భాష ఉపాధ్యాయునిగా రామారావుకు "ఆడ వేషం" వేసే అవకాశం కల్పిస్తే, మీసాలు తీయకనే నటించి, "మీసాల నాగమ్మ" పిలువ బడ్డారు. విద్యాభ్యాస సమయంలో ఆస్తి హరించుకు పోగా, కొద్ది రోజులు పాల వ్యాపారం, కిరాణా షాపు, ఒక ముద్రణాలయాన్ని నడిపారు. 1942 లో మేనరికంగా బసవ తారకంను వివాహ మాడారు. నాటి ప్రఖ్యాత నటులు "కొంగర జగ్గయ్య, రక్త కన్నీరు నాగభూషణం, కె.వి.ఎస్. ముక్కామల" లాంటి నటులతో "నేషనల్ ఆర్ట్ థియేటర్" నాటక సంస్థను స్థాపించారు. తర్వాత కాలంలో సదరు సంస్థ కొన్ని చిత్రాలు కూడా తీసింది. జయకృష్ణ, సాయికృష్ణ, హరికృష్ణ మోహన కృష్ణ, బాలకృష్ణ, రామకృష్ణ, జయశంకర్ కృష్ణ, కుమారులు కాగా, పురంధరేశ్వరి, భువనేశ్వరి, ఉమా మహేశ్వరి కూతుళ్ళ కలిగారు. 1947 లో పట్టభద్రులై మద్రాసు సర్వీస్ కమిషన్ పరీక్షలు రాసి 1100 మందికి, ఏడుగురిలో ఎంపికై సబ్ రిజిస్ట్రార్ ఉద్యోగం పొంది, తన కార్యక్షేత్రం సినీ రంగంగా ఎంచి, ఉద్యోగాన్ని వదిలారు. ప్రముఖ సినీ నిర్మాత బి.ఎ.సుబ్బారావు రామారావును మద్రాసు పిలిపించి, "పల్లెటూరి పిల్ల" చిత్రంలో కథానాయకుడి పాత్రను 116 రూపాయల పారితోషకం అందించారు.

అయితే 1949 లో విడుదలైన "మన దేశం" ఎన్టీఆర్ కెమెరా ముందు నిలిచిన తొలి చిత్రం అయింది. తర్వాత దర్శకుడు యోగానంద్ కలిసి మద్రాసులో చిన్న గదికి మకాం మార్చారు. 1951లో నటించిన, నాటికీ నేటికీ తెలుగు ప్రజల హృదయాలలో నిలిచిన పాతాళభైరవి" చిత్రం. 10 కేంద్రాలలో శత దినోత్సవాలు జరుపుకుంది. 1956 లో ×మాయాబజార్' చిత్రానికి ఎన్టీఆర్ తీసుకున్న 7500 రూపాయల పారితోషికం నాడు అత్యధికం. తర్వాత భూకైలాస్" "వెంకటేశ్వర మహత్యం" భారీ విజయాలు సాధించగా, "శ్రీమద్విరాటపర్వం"లో ఐదు పాత్రలు పోషించి ఔరా అనిపించు కున్నారు. 1952 నుండి ఎన్టీఆర్ పారితోషికం లక్షల్లోకి చేరింది. "లవకుశ", "సీతారామ కళ్యాణం", "దాన వీర శూర కర్ణ", "నర్తనశాల", "విశ్వామిత్ర" లాంటి చిత్ర రాజాలు, ఆయన నటనకు కలికి తురాయిలుగా నిలిచాయి. "న భూతో న భవిష్యతి" అనిపించాయి. "అడవి రాముడు" "యమగోల" బాక్సాఫీసు విజయాలు సాధించాయి. చిత్ర సీమలో రారాజుగా ఉన్న ఎన్టీఆర్ "ప్రజా సేవ" వైపు తమ దృష్టిని మరల్చారు. 1978లో రాష్ట్ర కాంగ్రెస్ లో కుమ్ము లాటలు, ఐదేళ్లలో 4గురు సీఎంలు మారడం, ఢిల్లీలో అధిష్టాన నిర్ణయానుసారం, సీఎంలు ఎన్నుకోబడిన సాంప్రదాయం, కాంగ్రెసు ప్రతిష్టను దిగజార్చడం జరిగింది. ఈ క్రమంలోనే 1982 మార్చి 21న హైదరాబాద్ కు చేరి, మార్చి 29 సాయంత్రం, రాజకీయ పార్టీని స్థాపించ నున్నట్లు ప్రకటించి, "తెలుగుదేశం" అని పేరు ఖాయం చేశారు. తన "చేవ్రోలెట్" కారునే "చైతన్య రథం"గా మార్పించి, దానిపై నలు మూలలా ఆంధ్రదేశ మంతటా పర్యటించి, ప్రచారం చేశారు. ఆంధ్రుల ఆత్మగౌరవ నినాదంతో, ప్రజల మనోభావాలను ప్రభావితం చేసి "ఢిల్లీలో తాకట్టు పెట్టిన ఆత్మగౌరవ పునరుద్ధరణ" పార్టీ లక్ష్యమని చాటి, ఎన్నికల బరిలో దిగి సర్వం తానే అయి, ప్రజాకర్షణతో, ఉద్వేగ భరితంగా, ఉద్రేక పూరితంగా ప్రసంగాలతో ప్రజా మద్దతు పొందారు. 1983 జనవరి 7న ప్రకటిత శాసన సభ ఫలితాలలో, 199 స్థానాలను సునాయాసంగా

గెలుచుకొని, 97 ఏళ్ల కాంగ్రెస్ పాలనకు బ్రేక్ వేయ గలిగారు. టిడిపి వ్యవస్థాపక నేతలలో ఒకరైన నాదెండ్ల భాస్కర్ రావు, 1986 ఆగస్టు 16న, నాటి దేశ ప్రధాని ఇందిర, ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ రాంలాల్ సహకారంతో, ఎన్టీఆర్ ను పదవీచ్యుతుని గావించి, అధికారం హస్తగతం చేసుకోగా, ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉద్యమ ఫలితంగా, సెప్టెంబర్ 16న తెలుగుదేశం అధినేత ఎన్టీఆర్ తిరిగి ముఖ్యమంత్రి


అయినారు. ఎన్టీఆర్ ఎందరో ప్రస్తుత ప్రజా ప్రతినిధులకు రాజకీయ జీవితాలను ప్రసాదించారు. విడిపోయిన తెలుగు రాష్ట్రాలకు సంబంధించి, ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా బాబు నాయుడు, దివంగత ఎన్టీఆర్ మంత్రివర్గంలో పని చేసిన వారే కావడం విశేషం. 1985 జూన్ 1న శాసన మండలి రద్దు, హుస్సేన్ సాగర్ కట్టపై ప్రసిద్ధుల విగ్రహాల ఏర్పాట్లు, సినిమా థియేటర్లకు స్లాబ్ విధానం, 1989 లో మొత్తం మంత్రివర్గాన్ని ఏకపక్షంగా రద్దుపరచి, కొత్త మంత్రి మండలి ఏర్పాటు, నేషనల్ ఫ్రంట్ ఏర్పాటులో కీలక పాత్ర, రెండు రూపాయల కిలో బియ్యం పథకం, సంపూర్ణ మద్య నిషేధం, స్త్రీలకు ఆస్తిలో వాటా 1991 నంద్యాలలో గౌరవ సూచకంగా, నాటి ప్రధాన మంత్రి పీవీ నరసింహారావుకు పోటీ పెట్టక పోవడం, 1989... 1994 మధ్య ప్రతిపక్ష పార్టీ నేతగా వ్యవహరించడం, 1993లో లక్ష్మీపార్వతిని వివాహ మాడటం, ఆమె సహచర్యం, తారకరాముని రాజకీయ ప్రస్థానంలో, ముఖ్యాతి ముఖ్య అంశాలుగా మిగిలాయి.

# డిఫెన్స్ కంపెనీల్లో విదేశీ పెట్టుబడులకు నిబంధనలు సడలించే యోచనలో కేంద్రం

**హైదరాబాద్** : దేశీయ డిఫెన్స్ కంపెనీల్లో విదేశీ సంస్థ పెట్టుబడులకు సంబంధించి నిబంధనలను మరింత సులభతరం చేయాలని కేంద్రం భావిస్తోంది. గతేడాది పాకిస్తాన్‌తో జరిగిన ఘర్షణ నేపథ్యంలో దేశీయ తయారీని ప్రోత్సహించే చర్యల్లో భాగంగా ప్రభుత్వం ఇందుకు సానుకూలంగా ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ప్రభుత్వ అనుమతి అవసరం లేని ఆటోమేటిక్ రూట్ కింద ఇప్పటికే లైసెన్సులు ఉన్న రక్షణ సంస్థలలో విదేశీ కంపెనీలు 49 శాతం వరకు పెట్టుబడి పెట్టడానికి అవకాశాలు ఉన్నాయి. దీన్ని 74 శాతానికి పెంచాలని ప్రభుత్వం యోచిస్తోంది. దీనివల్ల విదేశీ కంపెనీలు సులభంగా మన రక్షణ రంగ సంస్థల్లో మెజారిటీ వాటాను సొంతం చేసుకోవచ్చు. ప్రస్తుతం, కొత్త రక్షణ లైసెన్సుల కోసం దరఖాస్తు చేసుకున్నప్పుడు మాత్రమే విదేశీ కంపెనీలు స్వయంగా 74 శాతం వరకు స్వంతం చేసుకోవడానికి అనుమతి ఉంది. కొత్త నిబంధన ఇప్పటికే లైసెన్సులు ఉన్న కంపెనీలకు వర్తిస్తుంది. ఈ మార్పు ద్వారా స్నేహపూర్వక దేశాల నుంచి రక్షణ కంపెనీలను భారత్‌లో మరింత భారీగా పెట్టుబడి పెట్టడానికి ఆకర్షించే లక్ష్యంతో చేస్తోంది. రాబోయే కొన్ని నెలల్లో కొత్త నిబంధనలు అమలులోకి రావచ్చు. కాగా, గత 25 ఏళ్లలో భారత రక్షణ రంగంలోకి మొత్తం విదేశీ పెట్టుబడుల వాటా 26.5 మిలియన్ డాలర్లు(మన కరెన్సీలో రూ. 240 కోట్ల) వరకు మాత్రమే ఉన్నాయి.



# అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ నుంచి పోటీ.. డెలివరీ ఫీజు తొలగించిన బ్లింకిట్




**హైదరాబాద్** జక్విక్ కామర్స్ రంగంలో రోజురోజుకూ పోటీ తీవ్రమవు తోంది. ముఖ్యంగా అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి సంస్థల నుంచి స్టార్టప్ సంస్థలకు గట్టి పోటీ ఎదురవుతోంది. ఈ రెండు దిగ్గజ సంస్థలు మార్కెట్‌లోకి వేగంగా దూసుకొస్తుండటంతో ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న కంపెనీలు అప్రమత్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే క్విక్ కామర్స్‌లో మార్కెట్‌లీడర్‌గా ఉన్న బ్లింకిట్ గురుగ్రామ్, బెంగళూరు, ముంబయి వంటి ఎంపిక చేసిన మార్కెట్లలో డెలివరీ ఫీజును తొలగించింది. బలంగా వేళ్లూనుకున్న మార్కెట్లలో కొత్తగా వచ్చే ప్లేయర్లకు సవాల్ విసిరేందుకు ఈ మార్గాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తోంది. క్విక్ కామర్స్ విభాగంలో జెప్టో, స్విగ్గీ ఇప్పటికే కనీస కార్ట్‌వాల్యూతో పాటు, వివిధ రకాల ఫీజులను తొలగించాయి. హ్యాండ్లింగ్ ఫీజు, సర్‌ఛార్జ్ వంటి ఫీజులను జెప్టో గతేడాది

తొలగించింది. కనీస ఆర్డర్ విలువను కూడా రూ.99గా నిర్ణయించింది. ఆ మొత్తం దాటితే ఫ్రీ డెలివరీ అందిస్తోంది. స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ సైతం ఇదేబాటలో పయనిస్తోంది. బ్లింకిట్ మాత్రం ఈ ఛార్జీల విషయంలో వెనక్కి తగ్గలేదు. ఫ్లిప్‌కార్ట్ మినిట్స్, అమెజాన్ నౌ పేరిట.. ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ సంస్థలు ఈ రేసులోకి ఎంట్రీ ఇవ్వడంతో బ్లింకిట్ అప్రమత్తమైంది. వాటినుంచి పోటీ తట్టుకోవడానికి డెలివరీ ఫీజు తొలగించి ఖాతాదారులను నిలుపుకొనే ప్రయత్నాలను మొదలుపెట్టింది. సగటున రెండు డార్క్ స్టోర్ల ఏర్పాటే లక్ష్యంగా ముందుకెళు తున్నట్లు అమెజాన్ ప్రకటించింది. ఫ్లిప్‌కార్ట్ కూడా దూకుడుగా ముందుకెళుతోంది.

# మరింత వేగంగా ఫిర్యాదుల పరిష్కారం: ఆర్‌బిఐ

**హైదరాబాద్** బ్యాంకింగ్ సేవల్లో ఎదురయ్యే సమస్యలు, ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియను మరింత సమర్థంగా, వేగంగా మార్చేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. బ్యాంకులతో పాటు, ఇతర నియంత్రిత సంస్థల ఖాతాదారుల ప్రయోజనాలు కాపాడటమే లక్ష్యంగా 'రిజర్వ్ బ్యాంక్–సమగ్ర అంబుడ్స్‌మన్ పథకం –2026'ను తీసుకురానుంది. ఇందుకోసం 'రిజర్వ్ బ్యాంక్– అంబుడ్స్‌మన్ స్కీం 2025'కు కొన్ని సవరణలతో ముసాయిదాను శుక్రవారం విడుదల చేసి, ప్రజల అభిప్రాయాలు కోరింది. ఇవి కూడా వచ్చాక, క్రోడీకరించి, నిబంధనలు ఖరారు చేస్తుంది. కొత్త పథకం 2026 జులై 1 నుంచి అమల్లోకి రానుంది. ఫిర్యాదిదారులకు తక్కువ ఖర్చుతో, వేగవంతమైన పరిష్కారాన్ని అందించడమే దీని ప్రధాన లక్ష్యమని ఆర్‌బీఐ పేర్కొంది. విచారణలు క్లుప్తంగా ఉంటాయని, ఇవి సాధారణ సాక్ష్యాధారాల నిబంధనలకు లోబడి ఉండవని స్పష్టం చేసింది. ఈ బాధ్యతలను నిర్వహించేందుకు ఆర్‌బీఐ తన అధికారుల నుంచి ఒకరు లేదా అంతకంటే ఎక్కువమందిని ఆర్‌బీఐ అంబుడ్స్‌మన్, ఆర్‌బీఐ డిప్యూటీ అంబుడ్స్‌మన్‌లుగా నియమిస్తుంది. సాధారణంగా వీరి నియామక కాలపరిమితి ఒకేసారి మూడేళ్ల వరకు ఉంటుంది. ఫిర్యాదుల స్వీకరణ, పరిశీలన కోసం ఆర్‌బీఐ ఒకటి లేదా పలు చోట్ల సీఆర్‌పీసీ (సెంట్రలైజ్డ్ రిసీప్ట్ అండ్ ప్రాసెసింగ్ సెంటర్)లు ఏర్పాటు చేయనుంది. వినియోగదారులు తమ ఫిర్యాదులను ఆన్‌లైన్ ద్వారా సులభంగా సమర్పించే వీలుంటుంది. నూతన విధానంలో వివాదానికి సంబంధించిన మొత్తంపై గరిష్ఠ పరిమితి విధించలేదు. అంబుడ్స్‌మన్ లేదా డిప్యూటీ అంబుడ్స్‌మన్ ఆ వివాదాలపై రాజీ కుదర్చడం లేదా తగిన తీర్పు (అవార్డు) ఇవ్వడం ద్వారా సమస్యను పరిష్కరిస్తారు. ఖాతాదారులకు కలిగిన నష్టానికి సంబంధించి, గరిష్ఠంగా రూ.30 లక్షల వరకు పరిహారం చెల్లించాలని ఆదేశించే అధికారం అంబుడ్స్‌మన్‌కు ఉంటుంది. దీనికి అదనంగా మరో రూ.3 లక్షల వరకు పరిహారం అందించే వీలుందని ఆర్‌బీఐ వెల్లడించింది.

# నల్లజీలకర్రతో కీళ్లనొప్పులకు చెక్!

చలికాలంలో పెరిగే బరువును చూసి ఆందోళన చెందుతున్నారా? కీళ్లనొప్పులు వేధిస్తున్నాయా? అయితే మీ వంటగదిలోని నల్ల జీలకర్రను ఒకసారి నమ్మండి. పురాతన కాలం నుండి ఆయుర్వేదంలో దీనికి ప్రత్యేక స్థానం ఉంది. చలికాలం వచ్చిందంటే చాలు.. వేడివేడి బజ్జీలు, సమోసాలు వంటి వేయించిన ఆహార పదార్థాలు తినాలనిపిస్తుంది. అదే సమయంలో చలి వల్ల శారీరక శ్రమ తగ్గిపోతుంది. ఫలితంగా శరీరంలో కొవ్వు పేరుకుపోయి బరువు పెరగడం, జీర్ణక్రియ మందగించడం వంటి సమస్యలు మొదలవుతాయి. ఈ సమస్యలన్నింటికీ వంటగదిలో ఉండే నల్ల జీలకర్ర ఒక అద్భుతమైన పరిష్కారం అని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చలికాలంలో వ్యాయామం తగ్గడం వల్ల శరీరం కొవ్వును నిల్వ చేసుకుంటుంది. నల్ల జీలకర్ర శరీరంలో కొత్త కొవ్వు కణాలు ఏర్పడకుండా నిరోధిస్తుంది. ఇది సహజంగా బరువు తగ్గడానికి, స్థూలకాయాన్ని నియంత్రించడానికి సహాయపడుతుంది. చలికాలంలో రక్తనాళాలు కుంచించుకుపోవడం వల్ల గుండెపై ఒత్తిడి పెరుగుతుంది. నల్ల జీలకర్ర శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. దీనివల్ల రక్త ప్రసరణ సాఫీగా జరిగి గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది. సాధారణంగా ఈ సీజన్‌లో జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. నల్ల జీలకర్ర జీవక్రియను వేగవంతం చేస్తుంది. దీనివల్ల తీసుకున్న ఆహారం త్వరగా జీర్ణమవడమే కాకుండా శరీరానికి కావాల్సిన శక్తి అందుతుంది. చలికాలంలో చాలా మందిని వేధించే ప్రధాన సమస్య కీళ్ల నొప్పులు. నల్ల జీలకర్రలో ఉండే యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు శరీరంలోని



వాపులను తగ్గించి, కీళ్ల నొప్పుల నుండి ఉపశమనం కలిగిస్తాయి. చలికాలంలో వచ్చే జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటి ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి ఇందులోని యాంటీఆక్సిడెంట్లు సహాయపడతాయి. ఇది శరీర రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. నల్ల జీలకర్రను దోరగా వేయించి పొడి చేసుకోవాలి. ప్రతిరోజూ ఉదయం అర టీస్పూన్ పొడిని గోరువెచ్చని నీటిలో లేదా తేనెతో కలిపి తీసుకోవచ్చు. మీరు తాగే టీలో కూడా చిటికెడు పొడిని కలుపుకోవచ్చు.

# చపాతీ, రైస్ డిన్నర్‌లోకి ఏది మంచిది





మారుతున్న జీవనశైలితో జనాలు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. అందులో డయాబెటిస్ కూడా ఒకటి. ఒకప్పుడు కేవలం వయస్సు మళ్లిన వారిలో మాత్రమే కనిపించే ఈ సమస్య ఇప్పుడు యువకుల్లో కూడా కనిపిస్తుంది. అయితే దీన్ని నియంత్రించేందుకు సరైన ఆహారం ఎంతో ముఖ్యం. మారుతున్న ఆహారపు అలవాట్లు, లైఫ్ స్టైల్ కారణంగా చాలా మంది అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఇందులో చాలా మంది ఫేస్ చేసే ప్రధాన సమస్య డయాబెటీస్. దీన్ని నియంత్రణలో ఉంచుకోవాలంటై సరైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. అయితే డయాబెటీస్ ఉన్నవారు నైట్ డిన్నర్‌లోకి చపాతీ, రైస్ తినే విషయంలో చాలా గందరగోళానికి గురవుతారు. వీటని తినడం వల్ల శరీరంలో చక్కెర స్థాయిలు పెరుతాయని భావిస్తారు. కానీ ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ రెండు ఆహారాలు పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి.

వీటిని సరైన క్రమంలో తీసుకుంటే రెండు ఆరోగ్యానికి ప్రయోజనకరంగానే ఉంటాయని వారు చెబుతున్నారు.

ఒక కప్పు రైస్‌లో దాదాపు 50 గ్రాముల కార్బోహైడ్రేట్లు ఉండగా , చపాతీలో దాదాపు 15 గ్రాముల కార్బోహైడ్రేట్లు ఉంటాయి. బియ్యం కంటే చపాతీలో దాదాపు 2 గ్రాముల ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. గోధుమ పిండితో తయారు చేసిన చపాతీలో బియ్యం కంటే ఎక్కువ పోషకాలు ఉంటాయి. ఒక చపాతీలో దాదాపు 71 కేలరీలు, 3 గ్రాముల ప్రోటీన్, 0.4 గ్రాముల కొవ్వు, 15 గ్రాముల కార్బోహైడ్రేట్లు ఉంటాయి. బియ్యంలో గోధుమ కంటే భాస్వరం, మెగ్నీషియం తక్కువగా ఉంటుంది. ఇది ఫోలేట్, ఐరన్ రెండింటిలోనూ సమానంగా ఉంటుంది. కాబట్టి మధుమేహ వ్యాధిగ్రస్తులు రెండింటినీ తినవచ్చు. కానీ వాటిని సరైన పరిమాణంలో తీసుకోవడం ముఖ్యం.

చపాతీలు తినడం వల్ల అన్నం మోతాదును నియంత్రించడం సులభం అవుతుంది. రెండు చపాతీలతో భోజనం ముగించడం ఉత్తమం. జొన్నలు, సజ్జలు, రాగులు వంటి మిశ్రమ ధాన్యాలతో తయారు చేసిన చపాతీలలో తక్కువ గ్లైసెమిక్ సూచిక ఉంటుంది. ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉండటం వల్ల అవి మధుమేహాన్ని అదుపులో ఉంచుతాయి. శుద్ధి చేయని, తక్కువ గ్లైసెమిక్ సూచిక కలిగిన తృణధాన్యాల పిండిని ఎంచుకోవడం మంచిదని నిపుణులు అంటున్నారు .

# షుగర్ ఫ్రీ బిస్కెట్లు సైతం డయాబెటిస్‌కు కారణమవుతాయా?



ఈ రోజుల్లో డయాబెటిస్ అనేది సర్వసాధారణంగా మారిపోయింది. కానీ తీవ్రమైన వ్యాధిగా మారుతోంది. ఎవరికైనా డయాబెటిస్ ఉన్నట్లు నిర్ధారణ అయిన వెంటనే, వారు వెంటనే వివిధ రకాల ఆహార పదార్థాలను నివారించాలని సలహా ఇస్తారు. మొదట, చక్కెరను నిషేధిస్తారు. తరువాత స్వీట్లు, బిస్కెట్లు, స్నాక్స్, బంగాళాదుంపలు, శుద్ధి చేసిన పిండి, గోధుమ పిండి కూడా తినకుండా కట్టడి చేస్తారు.

ఈ రోజుల్లో డయాబెటిస్ అనేది సర్వసాధారణంగా మారిపోయింది. కానీ తీవ్రమైన వ్యాధిగా మారుతోంది. ఎవరికైనా డయాబెటిస్ ఉన్నట్లు నిర్ధారణ అయిన వెంటనే, వారు వెంటనే వివిధ రకాల ఆహార పదార్థాలను నివారించాలని సలహా ఇస్తారు. మొదట, చక్కెరను నిషేధిస్తారు. తరువాత స్వీట్లు, బిస్కెట్లు, స్నాక్స్, బంగాళాదుంపలు, శుద్ధి చేసిన పిండి, గోధుమ పిండి కూడా తినకుండా కట్టడి చేస్తారు. దీనివల్ల ప్రజలు ఏమి తినాలి. ఏమి తినకూడదు అని ఆలోచిస్తున్నారు. ఈ సందిగ్ధతను సద్వినియోగం చేసుకుని, మార్కెట్ చక్కెర రహిత ఉత్పత్తులతో నిండిపోయింది. బిస్కెట్లు, చాక్లెట్లు, ఐస్ క్రీం, స్వీట్లు ఇలా దాదాపు ప్రతిదీ చక్కెర రహితంగా లేబుల్స్ అందుబాటులోకి వచ్చాయి.మధుమేహ వ్యాధిగ్రస్తులు తరచుగా వీటిని సంకోచం లేకుండా తింటారు. వాటిలో చక్కెర లేనందున, తమ రక్తంలో చక్కెర స్థాయిలను ఎలా పెంచుకోగలరని ఆలోచిస్తారు? అయితే, "చక్కెర రహిత" అనే పదం తరచుగా ప్రజలను తప్పుదారి పట్టిస్తుందని వైద్యులు అంటున్నారు. ప్రజలు తరచుగా చక్కెర రహిత బిస్కెట్లను పూర్తిగా ఆరోగ్యకరమైనవిగా భావిస్తారు. ప్రతిరోజూ తినడం ప్రారంభిస్తారు. అయితే నిజం దీనికి విరుద్ధంగా ఉంటుందంటున్నారు వైద్యులు. చాలావరకు చక్కెర రహిత బిస్కెట్లు శుద్ధి చేసిన పిండితో తయారు చేయడం జరుగుతుంది. వాటిలో తెల్ల చక్కెర లేకపోయినా, శుద్ధి చేసిన పిండి రక్తంలో చక్కెరను వేగంగా పెంచుతుంది. వాటిలో తరచుగా శుద్ధి చేసిన నూనెలు, ట్రాన్స్ ఫ్యాట్‌లు ఉంటాయి. ఇవి అనారోగ్యకరమైనవి. శుద్ధి చేసిన పిండిని తీసుకోవడం వల్ల ఇన్సులిన్ స్థాయిలు అకస్మాత్తుగా పెరుగుతాయి. దీనివల్ల రక్తంలో చక్కెర శాతం పెరుగుతుంది. అందుకే చక్కెర రహిత బిస్కెట్లను ప్రతిరోజూ పెద్ద పరిమాణంలో తీసుకోవడం మధుమేహ వ్యాధిగ్రస్తులకు హానికరం. మధుమేహం లేని వారు కూడా భవిష్యత్తులో మధుమేహం వచ్చే ప్రమాదాన్ని పెంచుకోవచ్చని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మీరు చక్కెర లేని బిస్కెట్లు తింటుంటే, అవి మంచిదని భావించి వాటిని అతిగా తినకూడదని అర్థం చేసుకోవడం ముఖ్యం. వైద్యులు మీ తీసుకోవడం రోజుకు ఒకటి లేదా రెండు బిస్కెట్లకు పరిమితం చేయాలని, అప్పుడప్పుడు మాత్రమే తీసుకోవాలని సలహా ఇస్తున్నారు. ప్రతిరోజూ టీతో బిస్కెట్లు తినే అలవాటును మానుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చక్కెర లేని బిస్కెట్లు కొనుగోలు చేసేటప్పుడు, లేబుల్‌ను తప్పకుండా చదవండి. బిస్కెట్లు శుద్ధి చేసిన పిండితో తయారు చేయబడ్డాయా లేదా గోధుమలతో తయారు చేయబడ్డాయా అని తనిఖీ చేయండి. వాటిలో మంచి ఫైబర్ కంటెంట్ ఉండాలి. మాల్టోడెక్స్ట్రిన్ వంటి పదార్థాలను నివారించాలి. ఇది రక్తంలో చక్కెరను పెంచుతుందంటున్నారు వైద్యులు. అలాగే, ఉపయోగించిన కృత్రిమ స్వీటెనర్ రకాన్ని తనిఖీ చేయండి. లేబుల్ అస్పష్టంగా ఉంటే లేదా అధిక రసాయనాలను కలిగి ఉంటే, అటువంటి బిస్కెట్లను నివారించడం మంచిదంటున్నారు ఆరోగ్య నిపుణులు.

## స్లిమ్‌గా మార్చే సూపర్‌ఫుడ్స్..



ఈ మధ్య కాలంలో చాలా మంది స్లిమ్‌గా, అందంగా కనిపించాలని ఆరోగ్యంపై శ్రద్ధ పెడుతున్నారు. బరువు తగ్గేందుకు జిమ్‌కు వెళ్లడం డైట్స్ ఫాలో అవ్వడం చేస్తున్నారు. మరికొందరూ హాస్పిటల్స్ చుట్టూ తిరుగుతూ బరువు తగ్గేందుకు రకరకాల ట్రీట్‌మెంట్స్ తీసుకుంటున్నారు. కానీ చాలా మంది వీటి నుంచి పూర్తి పరిష్కారం పొందలేకపోతున్నారు. అయితే మన ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవడం ద్వారా మీరు సులభంగా బరువుతగ్గవచని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కాలీఫ్లవర్: బరువు తగ్గాలనుకునే వారికి కాలీఫ్లవర్ ఒక అద్భుతమైన ఆహారం. ఇందులో కేలరీలు తక్కువగా ఉంటాయి. అందువల్ల, దీనిని అన్నానికి బదులుగా తినవచ్చు. 100 గ్రాముల కాలీఫ్లవర్‌లో దాదాపు 25 గ్రాముల కేలరీలు ఉంటాయి. దీన్ని మీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా మీరు త్వరగా బరువు తగ్గేందుకు ఇది తోడ్పడుతుంది.

ఆపిల్స్: ఆపిల్స్ లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది, ఇది ఆకలిని నియంత్రించడంలో సహాయపడుతుంది. 100 గ్రాముల ఆపిల్ లో దాదాపు 52 గ్రాముల కేలరీలు ఉంటాయి. అందువల్ల, ఇది ఆకలిని నియంత్రిస్తుంది అలాగే రోజంతా మీకు అవసరమైన శక్తిని అందిస్తుంది. పనీర్: పనీర్‌ను సోయా పాలతో తయారు చేస్తారు. ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో ముఖ్యంగా కొవ్వు, కాల్షియం, ప్రోటీన్లు పుష్కలంగా ఉంటాయి. 100 గ్రాముల టోఫులో దాదాపు 76 గ్రాముల కేలరీలు ఉంటాయి. ఇది కూడా మీ ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. డ్రై ఫ్రూట్స్: బాదం, జీడిపప్పు, వాల్‌నట్స్, పిస్తా, బ్రెజిల్ నట్స్ , వేరుశెనగ వంటి గింజలలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. డ్రై ఫ్రూట్స్‌లో అసంతృప్త కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. 100 గ్రాముల గింజల్లో దాదాపు 550-600 కేలరీలు ఉంటాయి. అందువల్ల, బరువు తగ్గాలనుకునే వారికి అవి తగినంత పోషకాలు , శక్తిని అందిస్తాయి. బీన్స్, పప్పులు: బీన్స్ ,పప్పులు ప్రోటీన్, ఫైబర్, విటమిన్లు, ఖనిజాలతో కూడిన ఆరోగ్యకరమైన ఆహారాలు. వీటిలో ముఖ్యంగా ప్రోటీన్, ఫైబర్ అధికంగా ఉంటాయి. 100 గ్రాముల బీన్స్, పప్పులు దాదాపు 333 కేలరీలు కలిగి ఉంటాయి. ఇవి ఆరోగ్యంతో పాటు అవసరమైన మేర బరువు తగ్గడానికి ఉపయోగపడుతాయి.

## వీటిని తిన్నారంటే ఎముకలు నుజ్జు కావడం ఖాయం!



కాల్షియం.. ఒంట్లో ఎముకలు, దంతాలను బలంగా ఉంచడమే కాకుండా రక్తపోటు, కండరాల నియంత్రణ, కణాల పనితీరును నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. అయితే ఎముకలను బలహీనపరిచే కొన్ని ఆహారాలు ఉన్నాయి. కాల్షియం శరీరానికి చాలా ముఖ్యమైన ఖనిజం. ఇది ఒంట్లో ఎముకలు, దంతాలను బలంగా ఉంచడమే కాకుండా రక్తపోటు, కండరాల నియంత్రణ, కణాల పనితీరును నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. అయితే ఎముకలను బలహీనపరిచే కొన్ని ఆహారాలు ఉన్నాయి. ముఖ్యంగా శీతల పానీయాలను నేటి కాలంలో చిన్నా పెద్దా అందరూ ఇష్టపడతారు. అయితే ఇవి తాగడం వల్ల ఒంట్లో కాల్షియం లోపానికి కారణమవుతాయి. ఈ పానీయాలలో ఫాస్ఫోరిక్ ఆమ్లం ఉంటుంది. ఇది శరీరంలో కాల్షియం శోషణను నిరోధిస్తుంది. దీని కారణంగా ఎముకలు క్రమంగా బలహీనపడతాయి. కాబట్టి శీతల పానీయాలు తాగడం తగ్గించాలి. ఎర్ర మాంసం (మేక మటన్), ప్రాసెస్ చేసిన మాంసం (ఉదా. సాసేజ్, బేకన్, హాట్ డాగ్స్) తీసుకోవడం వల్ల యూరిక్ యాసిడ్ సమస్యలు వస్తాయి. ఇది ఎముకలపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. ఈ పదార్థం శరీరంలో కాల్షియం శోషణను ప్రభావితం చేస్తుంది. దీని కారణంగా ఎముకల ఆరోగ్యం క్షీణిస్తుంది.

కేకులు, క్యాండీలు, కుకీలు వంటి తీపి, ప్రాసెస్ చేసిన బేకరీ ఆహారాల్లో శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇవి కాల్షియం శోషణకు ఆటంకం కలిగిస్తాయి. ఈ ఆహారాలు శరీరంలో మంటను కలిగిస్తాయి. అవి ఎముకలను బలహీనపరుస్తాయి. అందుకే తీపి ఆహారాలకు దూరంగా ఉండాలి. టీలో కెఫిన్ ఉంటుంది. ఇది శరీరంలో కాల్షియం శోషణను తగ్గిస్తుంది. మీరు ఎక్కువగా టీ తాగితే మీ ఎముకల ఆరోగ్యానికి చాలా ప్రమాదకరం. టీ లేదా కాఫీ అధికంగా తీసుకోవడం వల్ల ఎముకల నుంచి కాల్షియం తగ్గుతుంది. ఇది ఎముకలను బలహీనపరుస్తుంది. కాబట్టి టీ, కాఫీ తాగడం తగ్గించి, నీళ్లు, ఇతర కాల్షియం అధికంగా ఉండే పానీయాలు తీసుకోవాలి.ఆల్కహాల్ తాగడం వల్ల ఎముకలపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఆల్కహాల్ శరీరంలో కాల్షియం శోషణను తగ్గిస్తుంది. ఇది మీ ఎముకలను బలహీనపరుస్తుంది. ఇది పెళుసు ఎముకలకు కారణమవుతుంది.

# న్యూజిలాండ్‌తో భారత్ మూడో వన్డే నేడు

## మధ్యాహ్నం 1.30 నుంచి

**సొంతగడ్డపై టీమ్ఇండియా ఆధిపత్యానికి పరీక్ష ఎదురుకానుంది. 2019 నుంచి స్వదేశంలో వన్డే సిరీస్ కోల్పోని ఆ జట్టు.. న్యూజిలాండ్‌తో నిర్ణయాత్మక పోరుకు సిద్ధమైంది. చివరిదైన మూడో వన్డే నేడే. స్వదేశంలో మరో సిరీస్‌ను చేజిక్కించుకోవాలనే పట్టుదలతో టీమ్ఇండియా ఉండగా.. భారత్‌లో తొలిసారి వన్డే సిరీస్ విజయం కోసం కివీస్ తహతహలాడుతోంది. మరి బ్యాటింగ్‌కు స్వర్గధామమైన ఇండౌర్‌లో ఏ జట్టుది పైచేయి అవుతుందో..!**



ఆసక్తికర సమరానికి వేళైంది. భారత్, న్యూజిలాండ్ మధ్య చివరి వన్డే ఆదివారం జరగనుంది. రెండు జట్లూ సిరీస్‌పై కన్నేశాయి. తొలి వన్డేలో టీమ్ఇండియా నెగ్గగా.. రెండో వన్డేలో కివీస్ పైచేయి సాధించింది. భారత్‌లో తొలిసారి టెస్టు సిరీస్ (2024) చేజిక్కించుకున్న కివీస్.. ఈ గడ్డపై మొదటిసారి వన్డే సిరీస్‌నూ సొంతం చేసుకోవాలనే ఆశతో ఉంది. నాలుగు ఐసీసీ టోర్నీలు సహా వన్డే క్రికెట్ ఆడేందుకు 16సార్లు భారత్‌కు వచ్చిన ఆ జట్టు.. ఒక్కసారి కూడా విజేతగా నిలవలేకపోయింది. మూడు సార్లు మాత్రమే సిరీస్‌ను నిర్ణయాత్మక పోరుకు తీసుకెళ్లగలిగింది. ఈసారి ఎలా ఆడుతుందన్నది ఆసక్తికరం. కోచ్‌గా సొంతగడ్డపై అనూహ్యంగా అయిదు టెస్టులు ఓడిపోయిన గంభీర్.. ఇప్పుడు వన్డే సిరీస్‌నూ కోల్పోతే మరింత తీవ్రమైన విమర్శలు ఎదుర్కోక తప్పదు.

**గిల్**

స్పిన్నర్లు రాణించాలి: రాజ్‌కోట్‌లో డరిల్ మిచెల్ అసాధారణ ఇన్నింగ్స్ భారత్ పరాజయానికి ప్రధాన కారణమైంది. నియంత్రణతో కూడిన దూకుడుతో అతడు అదిరే శతకం సాధించాడు. ముఖ్యంగా స్పిన్ బౌలింగ్‌లో అతడు ఆధిపత్యాన్ని ప్రదర్శించాడు. నిర్ణయాత్మక పోరులో పైచేయి సాధించాలంటే ఈ విభాగంలో టీమ్ఇండియా మెరుగుపడడం అవసరం. గత రెండు మ్యాచ్‌లో స్పిన్నర్లు జడేజా, కుల్‌దీప్ యాదవ్ తీవ్రంగా నిరాశపరిచారు. జడేజా రెండు మ్యాచ్‌ల్లో ఒక్క వికెట్టూ పడగొట్టలేకపోయాడు. రాజ్‌కోట్‌లో కుల్‌దీప్ ఏకంగా 82 పరుగులిచ్చాడు. రాజ్‌కోట్‌లో మిచెల్‌కు బౌలింగ్ చేయడానికి కుల్‌దీప్ వచ్చేటప్పటికి మ్యాచ్ సమతూకంగానే ఉంది. కానీ కుల్‌దీప్‌పై దాడికి దిగిన మిచెల్.. కివీస్‌ను పైచేయిలో నిలిపాడు. ఇండౌర్‌లో బౌండరీలు చిన్నవిగా ఉండడం, పిచ్ నుంచి సహకారం అందే అవకాశం లేని నేపథ్యంలో బౌలర్లకు మరింత సవాలు ఎదురుకానుంది. ఇక బ్యాటింగ్‌లో రోహిత్ జోరందుకోవాల్సివుంది. మరో సీనియర్ స్టార్ కోహ్లి గత మ్యాచ్‌లో త్వరగానే ఔటైనా మంచి లయలోనే ఉన్నాడు. కేఎల్ రాహుల్ ఫామ్ జట్టుకు సంతోషాన్నిస్తోంది. గత మ్యాచ్‌లో అతడు అజేయ శతకం బాదిన సంగతి తెలిసిందే. సిరీస్‌లో ఇంకా అతడు ఔట్ కాలేదు. శ్రేయస్ అయ్యర్ మాత్రం పెద్ద ఇన్నింగ్స్ బాకీ ఉన్నాడు. మధ్య ఓవర్లలో స్పిన్నర్లను ఎదుర్కోవడంలో భారత బ్యాటర్లు మెరుగు పడాల్సివుంది. ఈ మ్యాచ్‌కు భారత తుది జట్టులో కొన్ని మార్పులు జరగొచ్చు. నితీశ్ కుమార్ రెడ్డి స్థానంలో స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్ ఆయుష్ బదోని జట్టులోకి రావొచ్చు. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు ఆడని అర్ష్‌దీప్ సింగ్‌కు అవకాశం దక్కవచ్చు. ప్రసిద్ధ్‌కృష్ణ స్థానంలో అతణ్ని ఆడించే అవకాశముంది.

**మిచెల్**

**ఆత్మవిశ్వాసంతో కివీస్:** న్యూజిలాండ్ జట్టులో ఎనిమిది మంది ఆటగాళ్లు తొలిసారి భారత పర్యటనకు వచ్చారు. అయినా సిరీస్‌లో ఆ జట్టు గట్టి పోటీతో ఆకట్టుకుంది. రెండో వన్డేలో విజయంతో కివీస్ రెట్టించిన ఉత్సాహంతో బరిలోకి దిగుతోంది. గత మ్యాచ్ సెంచరీ హీరో మిచెల్ ఫామ్ ఆ జట్టుకు గొప్ప సానుకూలాంశమే. 215 పరుగులతో అతడు సిరీస్ టాప్ స్కోరర్‌గా ఉన్నాడు .రాజ్‌కోట్‌లో కాన్వే కూడా మంచి ఇన్నింగ్స్ ఆడాడు. ఈ ఇద్దరు మరోసారి సత్తా చాటాలని ఆ జట్టు కోరుకుంటోంది. పూర్తిగా బ్యాటింగ్‌కు సహకరించే పిచ్‌పై ఆ జట్టు బౌలర్లు ఎలా బౌలింగ్ చేస్తారో చూడాలి.

**పిచ్ ఎలా ఉందంటే..**

మూడో వన్డే వేదిక హోల్కర్ స్టేడియం పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలం. 2011లో సెహ్వాగ్ ఇదే మైదానంలో డబుల్ సెంచరీ (219) చేశాడు. ఆ మ్యాచ్‌లో భారత్ 418 పరుగులు సాధించింది. ఇక్కడ గత రెండు మ్యాచ్‌ల్లో టీమ్ఇండియా 399, 385 పరుగులు చేసింది. ఈ నేపథ్యంలో ఈసారి కూడా ఇక్కడ పరుగుల వరద ఖాయమని భావిస్తున్నారు. 350పై స్కోరు నమోదుకావొచ్చు.

**తుది జట్లు (అంచనా)...**

భారత్: శుభ్‌మన్ గిల్, రోహిత్, కోహ్లి, శ్రేయస్ అయ్యర్, రాహుల్, నితీశ్/ఆయుష్ బదోని, జడేజా, హర్షిత్ రాణా, కుల్‌దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, సిరాజ్; న్యూజిలాండ్: కాన్వే, నికోల్స్, యంగ్, మిచెల్, మైకెల్ హే, ఫిలిప్స్, బ్రాస్‌వెల్, క్రిస్టియన్ క్లార్క్, జేమీసన్, ఫౌక్స్, లెనాక్స్

# తిరుగులేని ఆర్సీబీ

## మెరిసిన స్మృతి, లారెన్, సయాలి

## దిల్లీ ఓటమి




నవీ ముంబయి: రోజు మాత్రమే మారింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు దూకుడు మారలేదు. 24 గంటల్లోనే ఆ జట్టు డబ్ల్యూపీఎల్‌-4లో మరో విజయాన్ని నమోదు చేసింది. శనివారం ఆర్సీబీ 8 వికెట్ల తేడాతో దిల్లీ క్యాపిటల్స్‌ను ఓడించింది. మొదట లారెన్ బెల్ (3/26), సయాలి సత్ఘరే (3/27), ప్రేమ రావత్ (2/16) ధాటికి దిల్లీ 20 ఓవర్లలో 166 పరుగులకు ఆలౌటైంది. షెఫాలి వర్మ (62; 41 బంతుల్లో 5ఐ4, 4ఐ6) టాప్ స్కోరర్. లూసీ హామిల్టన్ (36), స్నేహ్ రాణా (22) రాణించారు. స్మృతి మంధాన (96; 61 బంతుల్లో 13ఐ4, 3ఐ6) మెరుపులతో బెంగళూరు 18.2 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. జార్జియా వోల్ (54 నాటౌట్; 42 బంతుల్లో 5ఐ4, 2ఐ6) కీలక ఇన్నింగ్స్ ఆడింది. శుక్రవారం ఆర్సీబీ గుజరాత్‌ను ఓడించిన సంగతి తెలిసిందే. ఈ సీజన్లో వరుసగా నాలుగో విజయంతో ఆ జట్టు ప్లేఆఫ్స్ దిశగా మరో అడుగు వేసింది.

**సత్తా చాటిన స్మృతి:** 167 పరుగుల ఛేదనలో బెంగళూరు ఇన్నింగ్స్ నెమ్మదిగా సాగింది. 5 ఓవర్లకు ఆ జట్టు స్కోరు 27 పరుగులే.. పైగా ఒక వికెట్ పడింది. ఈ స్థితిలో స్మృతి బ్యాట్ ఝుళిపించింది. నందని బౌలింగ్‌లో సిక్స్‌తో మొదలైన ఆమె జోరు.. ఆ తర్వాత మరింత పెరిగింది. జార్జియా వోల్ నుంచి ఆమెకు చక్కటి సహకారం అందింది. దీంతో 10 ఓవర్లకు 83/1తో ఆర్సీబీ లక్ష్యం దిశగా సాగింది. ముఖ్యంగా చక్కని బ్యాటింగ్ కొనసాగించిన స్మృతి ప్రత్యర్థి బౌలర్లకు ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు. ఈ క్రమంలోనే ఈ స్టార్ బ్యాటర్ 31 బంతుల్లోనే అర్ధసెంచరీ అందుకుంది. మరోవైపు జార్జియా కూడా దూకుడుగా ఆడడంతో లక్ష్యం వేగంగా కరిగిపోయింది. సెంచరీ చేసేలా కనిపించిన స్మృతి.. ఈ మైలురాయికి నాలుగు పరుగుల దూరంలో ఔటైంది. నందని బౌలింగ్‌లో లూసీ పట్టిన ఓ మెరుపు క్యాచ్‌కు స్మృతి వెనుదిరిగింది. రిచా (7 నాటౌట్)తో కలిసి జార్జియా పని పూర్తి చేసింది. అంతకుముందు దిల్లీ తడబడినా.. మెరుగైన స్కోరుతో ఇన్నింగ్స్‌ను ముగించింది.

# పండుగ వేళ మరింత సాంప్రదాయంగా ఆకట్టుకుంటున్న సప్తమి గౌడ!



ప్రస్తుతకాలంలో సెలబ్రిటీలు తమ నటనతోనే కాదు అందంతో కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న విషయం తెలిసిందే.. అయితే సినిమాల ద్వారా ఆడియన్స్ కి, అభిమానులకు దగ్గర అవ్వడమే కాకుండా ఇటు సోషల్ మీడియాలో కూడా తమ అందాలతో అభిమానులకు దగ్గరవుతున్నారు. అలాగే అటు ఫాలోవర్స్ ను పెంచుకుంటున్నారు. అకేషన్ ఏదైనా సరే అందంగా ముస్తాబయి ఆ ఫోటోలను ఇంస్టాగ్రామ్ వేదికగా పంచుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఈరోజు సంక్రాంతి కావడంతో ఈ సంక్రాంతిని పురస్కరించుకొని ప్రముఖ హీరోయిన్ సప్తమి గౌడ ఇంస్టాగ్రామ్ వేదికగా కొన్ని ఫోటోలను పంచుకుంది. అందులో తన అందంతో ఆకట్టుకోవడమే కాకుండా.. సాంప్రదాయంగా కనిపించి అందరి హృదయాలు దోచుకుంది.

కన్నడ సినీ పరిశ్రమలో ఎటువంటి అంచనాలు లేకుండా 2022లో విడుదలైన చిత్రం కాంతార. ఇందులో హీరోగా రిషబ్ శెట్టి నటించగా , హీరోయిన్ గా సప్తమి గౌడ నటించింది.. ఆ తర్వాత బాలీవుడ్ లో ది వ్యాక్సిన్ వర్క్ సినిమాలో కూడా నటించింది. ఈ క్రేజ్ తోనే తెలుగులో హీరో నితిన్ నటించిన తమ్ముడు సినిమాలో నటించినప్పటికీ ఈ సినిమా డిజాస్టర్ మిగిలింది. కానీ సప్తమి గౌడ యాక్టింగ్ కి మాత్రం మంచి మార్కులే పడ్డాయి. కానీ తిరిగి మళ్ళీ తెలుగు సినిమాలలో నటించలేదు. ప్రస్తుతం కన్నడలో ది రైస్ ఆఫ్ అశోక్ అనే చిత్రంలో నటిస్తోంది సప్తమి గౌడ.నిరంతరం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ పలు రకాల ఫోటోలతో అభిమానులను కూడా ఆశ్చర్యపరుస్తూ ఉంటుంది. ముఖ్యంగా సినిమాలకు సంబంధించి అలాగే హార్స్ రైడింగ్ తో పాటూ తన క్యూట్ ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది ఈ ముద్దుగుమ్మ. తాజాగా సంక్రాంతి పండుగ సందర్భంగా సప్తమి గౌడ తన క్యూట్ ఫోటోలను షేర్ చేసింది. ఈ ఫోటోలలో లంగావోణీలో చాలా అందంగా కనిపిస్తూ చేతిలో పువ్వుతో చిరునవ్వు చిందిస్తూ హైలెట్గా నిలుస్తోంది. ఈ ఫోటోలు చూసిన అభిమానులు సైతం సప్తమి గౌడ అందం గురించి ఎంత పొగిడినా తక్కువే అంటూ అచ్చ తెలుగు అమ్మాయిలా ఉంది అంటూ కామెంట్స్ చేస్తున్నారు.అయితే సప్తమి గౌడ ఈ ఫోటోలను తన ఇంటి దగ్గర దిగిందా లేకపోతే సినిమా షూటింగ్ సెట్లో దిగినవా అనే విషయం మాత్రం తెలియాల్సి ఉంది. ముఖ్యంగా సప్తమి గౌడ రాబోయే రోజుల్లో తెలుగులో కూడా పలు సినిమాలలో నటించాలని అభిమానులు కూడా కోరుకుంటున్నారు. మరి రానున్న రోజుల్లో ఈమెకు అవకాశాలు లభిస్తాయేమో చూడాలి

# ఈషా రెబ్బా యొక్క పింక్ పర్ఫెక్షన్: టైమ్‌లెస్ చీర సొగసు



PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com